



# తెలంగాణ
# క్రీడావిధానము - 2025

తెలంగాణ ప్రభుత్వము
క్రీడాశాఖ





# విషయసూచిక


| | |
|---|---|
| ముందుమాట | 4 |
| నేపథ్యం: తెలంగాణలో క్రీడలు | 8 |
| దార్శనికత | 10 |
| మిషన్ | 10 |
| 1వ ప్రధాన అంశం - పరిపాలన, వ్యవస్థ | 12 |
| 2వ ప్రధాన అంశం – క్రీడల వ్యవస్థ | 23 |
| 3వ ప్రధాన అంశం – దీర్ఘకాలిక క్రీడాకారుల అభివృద్ధి (ఎల్‌టిఎడి) | 27 |
| 4వ ప్రధాన అంశం – మౌలిక సదుపాయాలు | 36 |
| 5వ ప్రధాన అంశం – నైపుణ్యాల అభివృద్ధి, కెరియర్ మార్గాలు వనరుల, పర్యవేక్షణ ప్రణాళిక | 40 |




# పదకోశం

| | | |
|---|---|---|
| బిఒటి | - | నిర్మాణం - నిర్వహణ - బదిలీ |
| సిబిఎఫ్ | - | కీలక నిల్వనిధి |
| సిఎం కప్ | - | ముఖ్యమంత్రి కప్ |
| సిఒఇ | - | సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ |
| ఐఒఎ | - | భారతీయ ఒలంపిక్ అసోసియేషన్ |
| కెఐఆర్‌టిఐ 3.0 | - | ఖేలో ఇండియా రైజింగ్ టాలెంట్ గుర్తింపు 3.0 |
| ఎల్‌డిఒ | - | లీజు - డెవలప్ - ఆపరేట్ |
| ఎల్‌టిఎడి | - | దీర్ఘకాలిక అథ్లెట్ డెవలప్‌మెంట్ |
| ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్‌ఇఐఎస్ | - | మహాత్మా జ్యోతిబాఫూలె తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నైవాసిక విద్యాసంస్థల సొసైటి |
| ఎంవైఎఎస్ | - | యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం |
| ఎన్ఎస్ఎఫ్ | - | జాతీయ క్రీడా సమాఖ్య |
| ఎన్ఎస్ఆర్ఎస్ | - | నేషనల్ స్పోర్ట్స్ రిపోజిటరి సిస్టమ్ |
| ఒ&ఎం | - | ఆపరేషన్ నిర్వహణ |
| ఒసిఐ | - | ఒవర్‌సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా |
| ఒపిఎ | - | జేబు నుంచి చెల్లించే భత్యం |
| పిపిపి | - | ప్రభుత్వ - ప్రయివేటు భాగస్వామ్యం |
| ఎస్ఎటిజి | - | తెలంగాణ క్రీడల ప్రాధికార సంస్థ |
| ఎస్‌హెచ్‌జి | - | స్వయం సహాయక గ్రూప్ |
| టిఎంఆర్‌ఇఐఎస్ | - | తెలంగాణ మైనారిటీల నైవాసిక విద్యా సంస్థల సొసైటి |
| టిఒఎ | - | తెలంగాణ ఒలంపిక్ సమాఖ్య |
| టిఎస్‌డిఎఫ్ | - | తెలంగాణ క్రీడా అభివృద్ధి నిధి |

| | | |
|---|---|---|
| టిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ | - | తెలంగాణ సాంఘిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సొసైటి |
| టిటిడబ్ల్యుఆర్‌ఇఐఎస్ | - | తెలంగాణ గిరిజన సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సొసైటి |
| వైఐపిఇఎస్‌యు | - | యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ & స్పోర్ట్స్ యూనివర్సిటీ |
| వైఐఎస్‌యు | - | యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ |
| వైఐఎస్ఎ | - | యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ. |

## ముందుమాట



**శ్రీ ఎ.రేవంత్ రెడ్డి**

**గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి**

క్రీడలు అంటే నాకు ఎంతో ఇష్టం. స్వతహాగా నేను ఫుట్‌బాల్ ప్లేయర్‌ను, ఇప్పటికీ వినోదం కోసం నేను ఆ గేమ్‌ను ఆడుతాను. యాధృచ్ఛికంగా, తెలంగాణలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలలకే పారిస్ ఒలంపిక్స్ జరిగాయి. ఇందులో మనదేశం అట్టడుగు స్థాయి ప్రదర్శనను కనబర్చింది. మన తెలంగాణ రాష్ట్రం నుండి కూడా వివిధ క్రీడలలో దాదాపు పన్నెండు మంది అథ్లెట్స్ పారిస్‌కు వెళ్లారు. అయితే ఎవరు పతకాలను సాధించలేకపోయారు. మనకన్న తక్కువ జనాభా గల దేశాలు, తక్కువ ఆర్థిక వ్యవస్థలు గల దేశాలు చక్కని ప్రతిభ కనబర్చుతుంటే, భారతదేశ అట్టడుగు స్థాయి ప్రదర్శన నన్ను ఎంతగానో బాధించింది. ఇది మొదటిసారి కాదు. ఇది ప్రతి ఒలంపిక్స్‌లో జరిగేదే. కొన్ని నెలలు బాధపడుతాం, కారణాలను చూపుతాం, నిందించడం జరుగుతుంది, వివరణలు ఇవ్వడమవుతుంది. ఆ తరువాత అంతా మామూలుగా అయిపోతుంది.

అనేక ఇతర దేశాలవలే ఇండియా ఒక క్రీడా దేశంగా ఎదగలేకపోవడానికి ప్రధాన కారణం క్రీడలను సొంత బ్యూరోక్రటిక్ పరిపాలనతో ఏదేని ఇతర ప్రభుత్వ శాఖగా పరిగణించడమే అని నేను ధృడంగా విశ్వసిస్తున్నాను. ప్రభుత్వ నియంత్రణ లేకుండా తెలంగాణలో క్రీడా పాలనను నేను సమూలంగా మార్చదలిచాను. మనదేశంతో పాటుగా ప్రపంచమంతటా, క్రీడల అభివృద్ధిలో ప్రయివేటు రంగం, చారిటీ ఫౌండేషన్స్, అద్భుత విజయ గాధలు గల ప్రముఖ క్రీడాకారుల ట్రాక్ రికార్డులు వున్నాయి. తెలంగాణలో ఇదే తరహా అభివృద్ధికి నేను కృషిచేస్తాను. ప్రయివేటు రంగం కృషికి మద్ధతు ఇవ్వడానికి మాత్రమే ప్రభుత్వ పాత్ర పరిమితం అవుతుంది.

ఒక సమగ్ర క్రీడా వాతావరణంను ఏర్పాటు చేయడానికి అవసరమైన అన్ని కీలక అంశాలపై దృష్టిసారించడమే నా లక్ష్యంగా వుంది. 'హబ్ అండ్ స్పోర్ట్స్ మోడల్'లో ప్రపంచ ప్రమాణాలు కలిగిన శిక్షణ అకాడమీలను ఏర్పాటు చేయడానికి ప్రయివేటు సంస్థలను మేము ప్రోత్సహిస్తాం. రాష్ట్రానికి, దేశానికి ప్రతిభగల క్రీడాకారులను అందించడానికి 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్శిటి ఆఫ్ తెలంగాణ' (వైఇపిఇఎస్‌యు)ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక నిర్మాణాత్మక శాస్త్రీయ విధానంలో క్షేత్రస్థాయిలో ప్రతిభను వెలికి తీసే కార్యక్రమాన్ని కూడా మేము చేపడుతున్నాం. పరికరాలు, కోచింగ్, జాతీయ, అంతర్జాతీయ పోటీల అవగాహనను కల్పించడం మొదలైన వాటి ద్వారా సరియైన సమయంలో సంపూర్ణ సహకారం ఇస్తూ వారిలోని పూర్తి సామర్థ్యాన్ని రాబట్టి మా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది. మన రాష్ట్రానికి వారు పతకాలు తెచ్చినప్పుడు మన క్రీడాకారులు, కోచ్‌లు, మద్దతు సిబ్బందిని కూడా సత్కరిస్తాం.

2050 నాటికి పూర్తిగా సాకారం అవుతుందని ఉద్దేశించిన రాష్ట్ర విజన్ అయిన 'తెలంగాణ రైజింగ్' అన్ని రంగాలలో బహుళార్థక అభివృద్ధిని చేకూర్చుతుంది. ఈ మిషన్‌లో భాగంగా, భవిష్యత్ తరాల కోసం సమగ్ర అభివృద్ధి, అవకాశాల కల్పన నిమిత్తం ఒక ధృడమైన పునాది వేయాలంటే క్రీడా వాతావరణంను అభివృద్ధి చేయడం అత్యంత కీలకమైనది. 2014 నుండి ప్రత్యేక రాష్ట్రం అయిన తెలంగాణ ప్రాంతం గతంలో అనేక క్రీడలలో సమర్థత కలిగిన క్రీడాకారులను అందించింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత క్రీడలకు ప్రభుత్వం నుండి తగినంత ప్రోద్బలం లభించలేదు. అయితే, ప్రస్తుతం నేను చేపడుతున్న పరివర్తనాత్మక సంస్కరణలు అతితక్కువ సమయంలోనే తెలంగాణ ఒక క్రీడల గమ్యస్థానంగా కీర్తిని గడిస్తుందని నేను విశ్వశిస్తున్నాను. మొత్తం ప్రపంచానికి ఒక నమూనాగా తెలంగాణ క్రీడా విధానం రూపొందించడానికి భాగస్వాములందరి సంపూర్ణ సహకారం, మద్దతును నేను కోరుతున్నాను.



**శ్రీ వాకిటి శ్రీహరి**

*గౌరవ క్రీడలు, యువజనాభ్యుదయం శాఖ మంత్రి*

*తెలంగాణ ప్రభుత్వం*

క్రీడలు మరియు యువజన సేవల మంత్రిగా పదవిని స్వీకరించిన కొన్ని రోజుల్లోనే కొత్త క్రీడా విధానానికి ఆమోదం లభించటం నేను ఒక అదృష్టంగా భావిస్తున్నాను. ఇంతటి ప్రాముఖ్యత గల విధానాన్ని అమలు చేయాల్సిన బాధ్యత నాకు అప్పగించబడటం అనేది అరుదైన గౌరవం. ఈ దిశగా సహకరించిన మన గౌరవనీయ ముఖ్యమంత్రికి నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి దూరదృష్టితోనే రాష్ట్రంలోని క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఇప్పటికే అనేక ముందడుగులు వేయబడ్డాయి. ఈ విధానం మరో కీలకమైన ముందడుగు మరియు దానిని అమలుపరచడానికి నేను పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని ప్రమాణం చేస్తున్నాను.

ఈ క్రీడా విధానం ప్రతిభను ప్రోత్సహించడం, క్రీడాకారుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణలో ప్రావీణ్యం వంటి సరైన ప్రాధాన్యతలపైనే ఆధారపడి ఉంది. చాలా సార్లు విధానాలు కోర్టు వివాదాలలో ఇరుక్కొని, వాటి సేవలు పొందవలసిన వారిని పక్కన పెట్టేస్తాయి. కానీ ఈ విధానం మాత్రం ప్రారంభ స్థాయిలో ఉన్న క్రీడాకారులు అయినా, ప్రఖ్యాతి పొందిన క్రీడాకారులు అయినా, కేంద్ర బిందువుగా చేసుకొని రూపుదిద్దబడింది. ఇది పునాది స్థాయి నుండి ప్రతిభ గుర్తింపు, శాస్త్రీయ శిక్షణ, కేరీర్ మార్గాలు మరియు ప్రతిభకు తగిన ప్రోత్సాహకాలను సరైన ప్రాధాన్యంగా చూపిస్తుంది. ఈ దృక్పథం క్రీడాకారులు, శిక్షకులు, మరియు సంస్థలు అభివృద్ధి చెందే వాతావరణాన్ని ఏర్పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను.

ఒకప్పుడు క్రీడలలో అత్యున్నత స్థాయిలో పోటీ పడాలని కలలు కన్న నేను, క్రీడా ప్రస్థానంలోని ఆనందాలను, సవాళ్లను నేను లోతుగా అర్థం చేసుకున్నాను. నా యవ్వనంలో, నేను నా నైపుణ్యాన్ని మెరుగుపర్చేందుకు నిరంతర శ్రమ చేశాను, కానీ అప్పటి పరిస్థితుల్లో మెరుగైన సదుపాయాలు లభ్యం కానందున వాటిని పొందడానికి రాష్ట్రాన్ని విడిచి వెళ్లాల్సి వచ్చింది. ఆ అనుభవం నాకు ఒక విలువైన పాఠం నేర్పింది: ప్రతిభ, అంకితభావం మాత్రమే సరిపోవు, వాటికి తోడ్పడే వ్యవస్థలు న్యాయంగా, పారదర్శకతతో, మరియు క్రీడాకారులకే ప్రాధాన్యం ఇచ్చే దృక్పథంతో పనిచేయాలి. ప్రతిభను గుర్తించి, కష్టాన్ని గౌరవించి, ప్రతి ఆశావహ క్రీడాకారుడిని పక్షపాతం లేకుండా వృద్ధిలోకి తెచ్చే వ్యవస్థను నిర్మించేందుకు క్రీడా మంత్రిగా నేను నిబద్ధతతో పనిచేస్తాను. క్రీడా క్షేత్రంలో తెలంగాణను అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు ఇది బలమైన అడుగు అవుతుంది.



## నేపథ్యం : తెలంగాణలో క్రీడలు

దేశ భౌతిక, సామాజిక, ఆర్థిక స్థితిగతులను తీర్చిదిద్దడంలో క్రీడలు కీలక పాత్రను పోషిస్తుంది. ఇది ఆరోగ్యం, దృఢత్వం, వ్యక్తిగత శ్రేయస్సును పెంపొందిచడమే కాకుండా విభిన్న ప్రాంతాలు, సంస్కృతులను ఏకతాటిపైకి తెచ్చి సామాజిక సామరస్యానికి కూడా తోడ్పడుతుంది. అదే సమయంలో క్రీడలలో విజయం జాతీయ స్థాయిలో గౌరవాన్ని, అంతర్జాతీయ గుర్తింపును ఇస్తుంది. పోటీతత్వం, సమిష్టి కృషి స్ఫూర్తి, క్రీడల ద్వారా సంక్రమించే ధృడత్వం సామాజిక ఐకమత్యాన్ని పెంపొందించటమే కాకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధికల్పన, పర్యటకం ద్వారా ఆర్థిక వృద్ధికి కూడా చేయూతనిస్తుంది. ఈ సుదూర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, అభివృద్ధి చెందుతున్న క్రియాశీలక సమాజాన్ని ఏర్పాటు చేయాడానికి ప్రతిస్థాయిలో క్రీడలను పెంపొందించి, అభివృద్ధి చేయడం దేశానికి అత్యంత కీలకం.

క్రీడాభివృద్ధిలో ముందుండి నడిపించేందుకు, ఇతర రాష్ట్రాలు కూడా అనుసరించేలా ఒక నమూనాను ఏర్పాటు చేయడానికి తెలంగాణ రాష్ట్రానికి అనేక అనుకూలతలు ఉన్నాయి. క్రీడల వారసత్వంలో ప్రత్యేకించి క్రికెట్, ఫుట్‌బాల్, బాడ్మింటన్, టెన్నిస్, క్రీడలలో, భవిష్య పురోగతి కోసం రాష్ట్రం బలమైన పునాదులను వేసింది. వృత్తిపరమైన క్రీడలకు హబ్‌గా గుర్తించబడిన హైదరాబాద్, అన్ని స్థాయిలలో క్రీడల కోసం రాష్ట్రానికి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభగల క్రీడాకారులను తయారు చేసింది. 2002 జాతీయ క్రీడలు, 2003 ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, 2007 మిలిటరీ వరల్డ్ గేమ్స్, 2009 వరల్డ్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్, 2009 ఐబిఎస్ఎఫ్ ప్రపంచ స్నూకర్ ఛాంపియన్ షిప్, 2024 ఇంటర్ కాంటినెంటల్ కప్ (ఫుట్‌బాల్), 2024 సంతోష్ ట్రోఫి వంటి ప్రధాన క్రీడా వేడుకలను రాష్ట్రం విజయవంతంగా నిర్వహించి, భారీతరహా క్రీడా వేడుకలను నిర్వహించడంలో తన సామర్థ్యాన్ని కనబర్చింది. అంతేకాక, 2023 ఐసిసి పురుషుల క్రికెట్ వరల్డ్ కప్‌ను నిర్వహించే సమయంలో అనేక మ్యాచ్‌లను నిర్వహించి అంతర్జాతీయ క్రికెట్ కోసం ఒక నిరంతర వేదికగా తెలంగాణ పని చేస్తున్నది. అంతేకాకుండా తన నిర్వహణ సామర్థ్యాన్ని కనబర్చుతూ, భారీ స్థాయిలో క్రీడా వేడుకలను

ప్రోత్సహిస్తూ ఇండియన్ ప్రీమియం లీగ్, ఇండియన్ సూపర్ లీగ్, ప్రో కబడ్డీ లీగ్ వంటి ప్రతిష్టాత్మక వార్షిక టోర్నమెంట్‌లను ఎప్పటికప్పుడు నిర్వహిస్తుంది.

అభివృద్ధి, ప్రగతి, సంతృప్తికి సాధనంగా క్రీడా సామర్థ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. ప్రపంచ శ్రేణి క్రీడల మౌలిక సదుపాయాలలో క్రీయా శీలక పెట్టుబడుల ద్వారా ప్రొఫెషనల్ క్రీడాకారులు, ఔత్సాహికులు ఇరువురికి అవసరమైన వేదికలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. తెలంగాణ క్రీడా విధానం (TSP) అమలు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఇతర క్రీడా సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రతిభను పెంపొందించడంలో, పటిష్టమైన క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడం మరియు క్రీడలలో స్థిరమైన ఉత్కృష్టతను నిర్మహించేలా ఒక నమూనాను రాష్ట్రంలో కొనసాగేలా చూడటానికి వీలుకల్పిస్తుంది.



## దార్శనికత

క్రీడావాతావరణం వివిధ కోణాలలో స్థిరమైన సమగ్రాభివృద్ధిని పెంపొందించడం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, విద్యా, సమగ్ర సహకారం ద్వారా ప్రతిభను పెంపొందించడం, ప్రపంచ స్థాయిలో సత్తా చాటుకొని, విజయం సాధించే క్రీడాకారులను తయారు చేయడం ద్వారా ప్రపంచ క్రీడా నాయకత్వంతో తెలంగాణ స్థానాన్ని సుస్థిరం చేయడం కోసం క్రీడా వాతావరణాన్ని కల్పించడం.

## మిషన్

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, మద్దతు కార్యక్రమాలు, హైదరాబాద్‌లో క్రీడా విశ్వవిద్యాలయం, ఉత్తమ క్రీడా అకాడమీల ద్వారా క్షేత్రస్థాయి ప్రతిభను పెంపొందించడం, శిక్షణ, ప్రగతి, స్థిరమైన ఉపాధి, ప్రపంచ వ్యాప్త విజయాల కోసం మార్గాలను, అవకాశాలను కల్పించడం ద్వారా ఒలంపిక్స్, పారా ఒలంపిక్స్, కామన్‌వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్‌లో సత్తాచాటే క్రీడాకారులను తయారు చేయడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు హబ్‌గా తెలంగాణను మార్చడం.

## ప్రధాన అంశాలు, లక్ష్యాలు

| 1వ ప్రధాన అంశం : పరిపాలన, వ్యవస్థ |
| --- |
| • 1వ లక్ష్యం : తెలంగాణలో స్పష్టమైన పరిపాలన వ్యవస్థలను మరియు క్రీడల కోసం పర్యవేక్షణ యంత్రాంగాలను ఏర్పాటు చేయడం.<br>• 2వ లక్ష్యం : రాష్ట్రంలో క్రీడల సంపూర్ణ అభివృద్ధి జరిగేలా ప్రపంచ స్థాయి సమీకృత వాతావరణాన్ని అభివృద్ధి చేయడం.<br>• 3వ లక్ష్యం : క్రీడాకారుల భద్రత సంక్షేమాన్ని, క్రీడల సమగ్రతను పెంపొందించడం. |
| 2వ ప్రధాన అంశం : స్పోర్ట్స్ ఎకోసిస్టమ్ |
| • 1వ లక్ష్యం : భాగస్వాములందరికి సహకరించే సుస్థిర క్రీడా వాతావరణాన్ని అభివృద్ధి చేయడం.<br>• 2వ లక్ష్యం : క్రీడలలో సమ్మిళితాన్ని, అందుబాటును పెంపొందించడం.<br>• 3వ లక్ష్యం : విద్యతోను సమాజ జీవనంతో క్రీడలను సమ్మిళిత పరచడం. |

**3వ ప్రధాన అంశం : దీర్ఘకాలిక అథ్లెట్ డెవలప్‌మెంటు (ఎల్‌టిఎడి)**

- 1వ లక్ష్యం : క్రీడాకారుని కేంద్రీకృత దీర్ఘకాలిక అభివృద్ధి ఫ్రేమ్‌వర్క్‌ను అమలుపరచడం.
- 2వ లక్ష్యం : ఒక సమగ్రమైన మరియు అసమానతలు లేని విధంగా ప్రతిభను గుర్తించి, పెంపొందించే నమూనాను ఏర్పాటు చేయడం.
- 3వ లక్ష్యం : నిర్వహణ – ఆధారిత శిక్షణ, పోటీతత్వ వ్యవస్థను అభివృద్ధి పరచడం.

**4వ ప్రధాన అంశం : మౌలిక సదుపాయాలు**

- 1వ లక్ష్యం : క్రీడాకారుల అభివృద్ధికి దోహదపడే క్రీడ మౌలిక సదుపాయాలను నిర్మించటం మరియు వాటిని మెరుగుపరచటం.
- 2వ లక్ష్యం : సమ్మిళిత, క్రియాశీలక సూత్రాలను రూపొందించడం, ఏకీకృతం చేయడం.

**5వ ప్రధాన అంశం : నైపుణ్యాల అభివృద్ధి, కెరియర్ మార్గాలు**

- 1వ లక్ష్యం : క్రీడాకారులకు ఉపాధి మార్గాలు, రిటైర్‌మెంట్ అనంతర సహకారాన్ని ఏర్పాటు చేయడం.
- 2వ లక్ష్యం : క్రీడాకారులకు అప్‌స్కిల్లింగ్, రిస్కిల్లింగ్ అవకాశాలను అందించడం.



## 1వ ప్రధాన అంశం – పరిపాలన వ్యవస్థ

- **బలోపేతం చేయబడిన క్రీడాపాలన పర్యవేక్షణ:** ప్రభుత్వం, క్రీడా సంఘాలు, విద్యా సంస్థల మధ్య పరస్పర తోడ్పాటు ద్వారా పారదర్శకమైన, నైతిక క్రీడల నిర్వహణకు వీలుకల్పించి ఒక పటిష్టమైన క్రీడా పరిపాలన వ్యవస్థను పెంపొందిస్తుంది.
- **సమీకృత ప్రపంచ స్థాయి వాతావరణం:** వైఐఎస్ఎ, వైఐపిఇఎస్‌యు, అట్టడుగు స్థాయి ప్రతిభా గుర్తింపు వంటి తెలంగాణ స్పోర్ట్స్ హబ్ వ్యూహాత్మక నాయకత్వంలో క్రీడాకారులను తీర్చిదిద్దడానికి మొత్తం క్రీడా వాతావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి తెలంగాణ ఒక సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది.
- **మెరుగైన క్రీడాకారుల భద్రత, సంక్షేమం:** ఒక సమగ్రమైన, భద్రత గల క్రీడా విధానం, సమస్యల పరిష్కార యంత్రాంగాలు, యాంటి డోపింగ్ చర్యలు అన్ని సురక్షిత, నిష్పాక్షిక వాతావరణాన్ని క్రీడాకారులకు అందిస్తూ, వారి శ్రేయస్సును పెంపొందించి, దుర్వినియోగం నుండి పరిరక్షిస్తుంది.

1. క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి సారిస్తూ క్రీడల నిర్వహించడం కోసం క్రీడా పరిపాలన అత్యంత కీలకమైనది. తెలంగాణ ప్రభుత్వ గొడుగు క్రింద నిర్వహించబడుతున్న ఒక సమగ్ర సంస్థగా వ్యూహాత్మక లక్ష్యాలను సాధించడానికి, పనితీరు పర్యవేక్షణకు, క్రమబద్ధీకరణలో పారదర్శకత ఉండేలా చూడటానికి ప్రభుత్వ సంస్థలు, క్రీడా సమాఖ్యలు, ఎన్‌జీఓలు, కార్పొరేషన్లతో పాటుగా భాగస్వాములకు తోడ్పాటును అందించాలి. నిష్పాక్షికత, సమగ్రత బాధ్యత, గౌరవమనే కీలక విలువలతో భాగస్వాములందరికి దిశా నిర్దేశం చేయాలి. ఖచ్చితమైన ప్రవర్తన నియమావళికి అనుగుణంగా సంస్థ పని చేయాలి. క్రీడల పాలక మండళ్ల స్వయం ప్రతిపత్తిని గౌరవిస్తూ, పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్వహించడానికి స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలి. క్రీడాకారులు, ఇతర భాగస్వాముల కోసం నిష్పాక్షిక, నైతిక పర్యావరణ వ్యవస్థ ఉండేలా చూడటానికి క్రీడల యదార్థత తోడ్పాటు భాగస్వామ్య ప్రాతినిధ్యాన్ని పెంపొందించడానికి ఒక పటిష్టమైన పాలన మార్గదర్శక సూత్రాలను ఏర్పాటు చేయడమవుతుంది.

రాష్ట్రస్థాయి క్రీడా సంఘాలకు తరచుగా పాలన సవాళ్లతో పాటుగా అంతర్గత వివాదాలు, వివిధ మార్గాల ద్వారా అనుబంధం, గుర్తింపు కోరుతూ సమాంతర సంస్థల ఆవిర్భావం వంటి వాటితో సతమతమవుతాయి. వీటిని నివారించడానికి రాష్ట్రం క్రీడా పరిపాలనపై సమగ్ర మార్గదర్శకాలను అమలుపరుస్తుంది. తద్వారా అన్ని సంఘాలకు క్రమం తప్పకుండా తనిఖీలను తప్పనిసరి చేస్తుంది. గుర్తింపు పొందని సంఘాలను ఇప్పటికే గుర్తింపు వున్న సంఘాలతో విలీనం కావడానికి లేదా సూచిత మార్గాల ద్వారా అనుబంధంగా ఉండడానికి ప్రోత్సహించడం జరుగుతుంది.

**ఇందుకోసం రాష్ట్రం ఈ క్రింది చర్యలు చేపట్టాలి:**

- **ఏకీకృత నమోదు:** పాలన, నైతిక ప్రమాణాలను పాటించే సమాఖ్యలకు సంబంధించి సంబంధిత జాతీయ క్రీడా సమాఖ్యలు గుర్తించిన వాటికి మాత్రమే లైసెన్సులను జారీ చేసి ఏకీకృత నమోదు ప్రక్రియను ఏర్పాటు చేస్తుంది.
- **నిరంతర పర్యవేక్షణ మరియు తనిఖీలు:** అన్ని గుర్తింపు పొందిన క్రీడా సంస్థల పనితీరు, పాలనను క్రమం తప్పకుండా అంచనా వేయడానికి ఒక రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ యంత్రాంగాన్ని ఏర్పాటుచేయడమవుతుంది. వార్షిక ఆడిట్లు రాష్ట్ర, జాతీయ విధానాలకు అనుగుణంగా వుండేలా చూస్తాయి.
- **సమీకృత క్రీడా క్యాలెండర్:** గుర్తింపు పొందిన క్రీడా సంఘాల సహకారంతో రాష్ట్రం ఒక సమగ్ర వార్షిక టోర్నమెంట్ క్యాలెండర్‌ను అభివృద్ధి చేసి, ముఖ్యమంత్రి కప్ (సిఎం కప్)తో అనుసంధానించడం జరుగుతుంది.

2. **అంతర్ శాఖల సంస్థాగత సహకారం:** అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను, వ్యాయామ విద్యను అభివృద్ధి పరచడానికి తెలంగాణ ప్రభుత్వం సహకారాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఈ క్రిందివి చేరి ఉంటాయి.

   - **అంతర్ శాఖల సహకారం:** తెలంగాణ క్రీడలు, యువజనాభ్యుదయం శాఖ పాఠశాల, కళాశాల పాఠ్యాంశాలలో క్రీడలను అనుసంధానించడం, అంతర్ పాఠశాల / విశ్వవిద్యాలయ పోటీలను నిర్వహించడం, ఎంపిక చేసిన నైవాసిక పాఠశాలల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం, డాటా మేనేజిమెంట్ సిస్టమ్ ద్వారా విద్యార్థి భాగస్వామ్యాన్ని గుర్తించడం, పాఠశాలల్లో క్రీడా శిక్షణ కోసం

కమ్యూనిటీ వాలంటీర్లను పరిచయం చేయడం. వ్యాయామ ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం కోసం విద్యాశాఖ ఇతర శాఖలతో కలిసి పనిచేస్తుంది.

- **అంతర్ సంస్థల భాగస్వామ్యాలు** : క్రీడా విజ్ఞాన శాస్త్రం, శిక్షణ నిర్వహణలో నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడానికి తెలంగాణ స్పోర్ట్స్ హబ్ సమన్వయంతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా సంస్థలతో రాష్ట్రం భాగస్వామ్యం కుదుర్చుకుంటుంది.
- **ప్రయివేటు రంగంతో ఒడంబడిక** : క్రీడా మౌలిక సదుపాయాలు పెంపొందించడానికి నైపుణ్యం కలిగిన శిక్షకులను, సాంకేతిక సిబ్బందిని నియమించుకోవడానికి రాష్ట్రం ప్రయివేటు రంగ భాగస్వామ్యులను నియుక్తం చేస్తుంది.




3. **క్రీడా కేంద్రంగా తెలంగాణ:** క్రీడా పర్యావరణ వ్యవస్థ యొక్క అన్ని కోణాలలో స్థిరమైన సమగ్ర అభివృద్ధిని చేయడం ద్వారా ఛాంపియన్ల కేంద్రంగా రూపొందించాలనే రాష్ట్ర దార్శనికతను సాకారం చేయడానికి తెలంగాణ క్రీడా కేంద్రం (Sports hub) ఒక మూలస్థంభంగా ఉంటుంది. ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధి, శిక్షణ, క్రీడా విద్య, అట్టడుగు స్థాయి నుండి వృద్ధి వంటి ప్రధానరంగాలలో వ్యూహాత్మక నాయకత్వం, విధానపరమైన మార్గదర్శకాలను సమకూరుస్తూ ఒక గొడుగు క్రింద అన్ని వ్యవస్థలు పనిచేసే  సంస్థగా ఉంటుంది. ఈ చొరవ వల్ల రాష్ట్రంలో బలమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను స్థాపించి, తెలంగాణను క్రీడా నైపుణ్యానికి ఒక ప్రముఖ కేంద్రంగా ఉంచాలని లక్ష్యంగా పెట్టుకోవడమయింది.

**వ్యవస్థా స్వరూపం:**

తెలంగాణ క్రీడా కేంద్రంను (Sport hub) ప్రముఖ రంగాల నుండి మేధావులతో కూడిన పాలక మండలి నిర్వహిస్తుంది. ఇందులో:

- కనీసం నలుగురు ప్రతిష్టాత్మక క్రీడాకారులు
- కనీసం నలుగురు వ్యాపార, కార్పోరేట్ నేతలు
- కనీసం ఇద్దరు క్రీడా పరిపాలనా నిపుణులు లేదా అధికారులు
- తెలంగాణ ప్రభుత్వానికి చెందిన సంబంధిత ప్రతినిధులు, మరియు
- ప్రత్యేక ఆహ్వానితులు ఉండడం జరుగుతుంది

ఇందులో ఒకరు అధ్యక్షుడు/రాలుగా, మరొకరు ఉపాధ్యక్షుడు/రాలుగా నియమించబడతారు.

రాష్ట్ర క్రీడాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా లక్షిత కార్యక్రమాలు, చొరవల కోసం తెలంగాణ క్రీడా అభివృద్ధి నిధిని (TSDF) సమర్ధవంతంగా జవాబుదారీతనంతో వినియోగించేలా క్రీడా కేంద్రం పర్యవేక్షిస్తుంది.

**క్రీడా కేంద్రం క్రింద కీలక సంస్థలు / కార్యక్రమాలు**

- యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమి
- తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ

ఈ సంస్థలు తెలంగాణ అంతటా అభివృద్ధి చెందుతున్న లేదా క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్ధారిస్తాయి.

4. **యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ (YIPESU):** వివిధ క్రీడలకు సంబంధించిన రంగాలలో అగ్రశ్రేణి నిపుణులను తయారు చేయడానికి ఒక ప్రధాన సంస్థగా దీనిని స్థాపించడమవుతుంది. ఈ విశ్వవిద్యాలయం క్రీడా శిక్షణ, క్రీడా విజ్ఞాన శాస్త్రం పనితీరు మెలకువలపై దృష్టి సారిస్తూ అండర్

గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టోరల్, డిప్లొమా సర్టిఫికెట్ కోర్సులతో పాటు అనేక రకాల కార్యక్రమాలను అందిస్తుంది. క్రీడలలో విజ్ఞానం, అభ్యాసాలను అభివృద్ధి చేయడానికి YIPESU అత్యాధునిక పరిశోధనలను చేపడుతుంది. విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో ప్రత్యేక పాఠశాలలు, క్రీడా అకాడమీలు, శాటిలైట్ క్యాంపస్‌లు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoEs)లతో పాటు విశిష్ట క్రీడాకారులకు మద్దతునివ్వడం కోసం రూపొందించిన అత్యాధునిక పనితీరు సౌకర్యాలతో కూడి ఉంటుంది.

YIPESU రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయంగా ఉండి దాని సంస్థాగత స్వరూపం క్రీడా విద్య, రాష్ట్రదృక్పథం యొక్క ప్రత్యేక అవసరాలను ప్రతిబింబిస్తూ 1991, తెలంగాణ విశ్వవిద్యాలయ చట్టం, దానికి చేసిన సవరణల ప్రకారం తెలంగాణలోని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల మార్గదర్శక సూత్రాలను పాటిస్తుంది.

YIPESU **నిర్మాణం:**

యూనివర్శిటీలో వివిధ క్రీడా విభాగాలలో బోధన, పరిశోధన, శిక్షణపై దృష్టి పెట్టే అనేక అధ్యయన విభాగాలు ఉంటాయి (ఉదాహరణకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్ సైన్సెస్ స్కూల్, స్పోర్ట్ మేనేజ్‌మెంట్ స్కూల్, స్పోర్ట్ టెక్నాలజీ అండ్ అనలిటిక్స్ స్కూల్, స్పోర్ట్ మెడిసిన్ స్కూల్, స్పోర్ట్ సైకాలజీ స్కూల్), అలాగే క్రీడలలో అధునాతన పరిశోధన మరియు అభివృద్ధిపై దృష్టి పెట్టే సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (**CoEs**) ఉంటాయి. అదనంగా, భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయబడతాయి, తద్వారా యూనివర్శిటీ ప్రభావం మరింత విస్తరిస్తుంది. అలాగే, రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న మరియు కొత్తగా ఏర్పాటు చేయబోయే క్రీడా పాఠశాలలు యూనివర్శిటీకి ఫీడర్ సంస్థలుగా పనిచేస్తూ ప్రతిభను ప్రారంభ దశలో గుర్తించి పోషిస్తాయి.

యూనివర్శిటీని సమర్ధవంతమైన పరిపాలన కోసం అకాడమిక్ కౌన్సిల్, ఫైనాన్స్ కమిటీ, ప్లానింగ్ బోర్డు మరియు ఇతర కమిటీలాంటి అధికార సంస్థలు పాలిస్తాయి. సాధారణ నిధులతో (**General Fund**) కార్యకలాపాలు నిర్వహిస్తూ, ఫీజులు, విరాళాలు, ప్రభుత్వ నిధులు మరియు ఇతర సహకారాల ద్వారా దీర్ఘకాలిక నిధులను సేకరించి, ఆత్మ నిర్భరత మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉంటుంది.

**YIPESUలక్ష్యాలు:**

- **బోధన, అభ్యాసం:** వ్యాయామ విద్య, క్రీడా విజ్ఞాన శాస్త్రం, స్పోర్ట్స్ మెడిసిన్, సోషల్ సైన్సెస్, స్పోర్ట్స్ టెక్నాలజీ, ఇతర అనుబంధ విభాగాలలో శిక్షకులు, మేనేజర్లు, క్రీడా విశ్లేషకులు, ఫిజియోథెరపిస్టులు, స్పోర్ట్స్ సైకాలజిస్టులు, పోషకాహార నిపుణులు, క్రీడా పాత్రికేయులు మొదలైన రంగాలలో ప్రపంచస్థాయి నిపుణులను తయారుచేయడం కోసం విశ్వవిద్యాలయం డిగ్రీ, డిప్లొమా సర్టిఫికేట్ కోర్సులతో పాటు డాక్టోరల్ కోర్సులను అందిస్తుంది.

- **పరిశోధన :** క్రీడా శిక్షణ, క్రీడా విజ్ఞాన శాస్త్రాలలో పనితీరు మెరుగుదల, నైపుణ్యం గల పనికి దోహదపడటంలో పరిశోధనను చేపట్టడం కోసం YIPESU ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో సమన్వయపరచుకుంటుంది.

- **అత్యున్నత శ్రేణి అథ్లెట్ల పనితీరును మెరుగుపరచడం:** జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలలో తమ పనితీరును మెరుగుపరచుకోవడం కోసం పారా అథ్లెట్లతో సహా అత్యున్నత శ్రేణి అథ్లెట్లకు అత్యాధునిక సౌకర్యాలు, ప్రయోగశాలలను సమకూర్చడం కోసం విశ్వవిద్యాలయం ప్రతిభా కేంద్రంగా ఉంటుంది.

5. **యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమి** (YISA) : తెలంగాణలో ఒక ప్రధాన, అత్యున్నత పనితీరుతో కూడిన క్రీడాభివృద్ధి సంస్థగా దీనిని ఉద్దేశించడమైనది. ఇది అనేక విభాగాలలో క్రీడా ప్రతిభను గుర్తించడం, శిక్షణ ఇవ్వడం, పెంపొందించడం కోసం రూపొందించడమైనది. YISA ఒక హబ్ అండ్ స్పోక్ విధానంలో సెంట్రల్ హబ్‌తో ఫ్యూచర్ సిటీలో నిర్వహించబడుతూ రాష్ట్రమంతటా ప్రస్తుత క్రీడా సౌకర్యాలతో అనుసంధానించబడుతుంది.

YISA **లక్ష్యాలు :**

- **ప్రతిభను కనిపెట్టడం, మెరుగుపరచడం:** YISA ప్రాథమికంగా హాకీ, బాడ్మింటన్, ఫుట్‌బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, షూటింగు, బాక్సింగ్, వాలీబాల్, రెస్లింగ్, బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, విలువిద్య, జిమ్నాస్టిక్స్‌లో ప్రపంచ స్థాయి అకాడమీలను ఏర్పాటుచేస్తుంది. తెలంగాణలోని అన్ని గుర్తింపు పొందిన

క్రీడలతోపాటు ఇతర ఒలంపిక్ క్రీడలు, ఎయిర్-స్పోర్ట్స్, ఇ-స్పోర్ట్స్, పికిల్‌బాల్ వంటి భవిష్యత్తు క్రీడలలో నిర్దిష్ట క్రీడా అకాడమీలను ఏర్పాటు చేయడం కోసం దీనిని విస్తరింపచేయవచ్చు. ఇది ముందుగా ప్రతిభను గుర్తించడం, శిక్షణపై దృష్టి సారించడంతోపాటు క్రీడాకారులు క్రీడలు, విద్యార్జన రెండింటిని చేపట్టడానికి ఒక సమీకృత నైవాసిక పాఠశాలలను సమకూర్చడమవుతుంది. 'YISA' ప్రపంచస్థాయి శిక్షకులను తెలంగాణకు తీసుకువస్తుంది. అదే సమయంలో ప్రస్తుత శిక్షకులను కూడా పార్శ్య శిక్షణ అందిస్తుంది.

- **ప్రధాన ఈవెంట్ల నిర్వహణ:** YISAల రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను హైదరాబాద్‌లో నిర్వహించడానికి అత్యాధునిక అంతర్జాతీయ స్థాయి క్రీడా స్టేడియంలను, సౌకర్యాలను కలిగి ఉంటుంది. వీటికి అదనంగా, అకాడమీలలో వివిధ క్రీడలకు రాష్ట్ర, జాతీయ జట్ల కోసం శిక్షణ శిబిరాలకు వేదికగా ఉంటుంది.
- **డేటా నిర్వహణ మరియు ఆటగాళ్ల ట్రాకింగ్: YISA** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ **(SATG)** యొక్క సహకారంతో, రాష్ట్రంలో ఆటగాళ్లు, శిక్షకులు, ఇతర సిబ్బంది యొక్క ప్రదర్శన ప్రొఫైల్స్ మరియు డేటా కలిగి ఒక రాష్ట్ర క్రీడా భాండాగారం **(**repository**)** నిర్వహిస్తుంది. ప్రారంభ దశ నుండి పాఠశాల స్థాయి, ప్రొఫెషనల్ స్థాయి వరకు అన్ని స్థాయిలలో ఈ డేటా ఉంటుంది. విధానపరమైన నిర్ణయాలు మరియు విధానాల అభివృద్ధికి ఈ సమగ్ర డేటా ఉపకరిస్తుంది. అలాగే ఆటగాళ్ల పురోగతిని మరియు గణాంకాలను కాలక్రమేణా ట్రాక్ చేయడంలో ఉపయోగపడుతుంది. ఈ రిపాజిటరీను జాతీయ స్థాయిలో డేటా ప్రమాణీకరణ మరియు సరిచూడుట కోసం నేషనల్ స్పోర్ట్స్ రిపాజిటరీ సిస్టమ్ **(NSRS)**తో కూడా నిరంతరం సమన్వయం చేసుకుంటుంది.

YISA **ఆపరేటింగ్ మోడల్**

**YISA** బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ **(BOT)** మోడల్ కింద పనిచేస్తుంది. ఇది ఒక జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయి సమన్వయకర్త ద్వారా నిర్వహించబడుతుంది, ఆ అకాడమీని ఆచరణ సాధ్యమయ్యే వ్యాపార పద్ధతిలో నడిపిస్తారు. ఈ పద్ధతిలో ప్రైవేట్ ఇంటిగ్రేటర్ కొత్త ఆవిష్కరణలు, నిధులు మరియు నైపుణ్యాన్ని తీసుకువస్తారు, అలాగే ఆటగాళ్లకు

మెరుగైన అనుభవం కల్పిస్తారు. ఆపరేషన్ మరియు మూలధన ఖర్చులను నిర్వహించడానికి, ఇంటిగ్రేటర్‌కు పూర్తి స్వతంత్రత కల్పించబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రపు రుసుముతో భూమిని, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. ఈ మొత్తం మాస్టర్‌ప్లాన్‌ను ఇంటిగ్రేటర్, రాష్ట్ర ప్రభుత్వం మరియు స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ, క్రీడా పాలక మండలి సంయుక్తంగా ఆమోదిస్తారు.

సమన్వయకర్త రాష్ట్ర జట్లను జాతీయ/అంతర్జాతీయ క్రీడా పోటీలకు అవసరమైన సహకారాన్ని అందజేస్తారు. తెలంగాణ క్రీడా సాధికార సంస్థ ద్వారా నిర్వహించబడే స్థానిక పోటీల ద్వారా గ్రామీణ స్థాయి ప్రతిభా శోధనకు మద్దతు అందజేస్తారు మరియు నిపుణులైన శిక్షకులతో అంతర్జాతీయ శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. అంతేకాక, **YISA** రాష్ట్రంలో ప్రధాన క్రీడా పోటీలను నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు పారా-ఆటగాళ్లు మరియు ప్రత్యేక ఆటగాళ్ల కోసం సమన్వయాన్ని ప్రోత్సహిస్తుంది.

6. **తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (SATG ) అధికారం** తన కీలకమైన కార్యక్రమాల ద్వారా క్రీడల గ్రామీణ స్థాయి అభివృద్ధి మరియు వాటి అమలుపైనే కేంద్రీకృతమవుతుంది:

- **క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడం: SATG** క్రీడలలో యువత పాల్గొనేలా ప్రేరేపించి, సామూహిక క్రీడా కార్యక్రమాలను ప్రోత్సహించి, ప్రపంచ స్థాయి క్రీడా సదుపాయాలను అందించడం ద్వారా ఒక బలమైన క్రీడా సంస్కృతిని తెలంగాణాలో పెంపొందిస్తుంది. ఆరోగ్యం మరియు శారీరక దారుఢ్యంపై దృష్టి సారించి, సమగ్ర సమాజ అభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు, పిల్లలలో క్రీడల పట్ల అవగాహనను అభిరుచిని కలిగిస్తుంది.

- **గ్రామీణ స్థాయి అభివృద్ధి మరియు కార్యక్రమాల అమలు:** రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలలో క్రీడలు మరియు శారీరక చైతన్యం, సంస్కృతిని పెంపొందించడానికి **SATG** విద్యా శాఖతో కలిసి పనిచేస్తుంది. రాష్ట్రంలోని క్రీడా పాఠశాలల నెట్‌వర్క్ బలోపేతం చేయడమేకాకుండా, కొన్ని నిర్దిష్ట క్రీడల కోసం ఆధునిక సదుపాయాలతో ఉన్న నివాస పాఠశాలలను శిక్షణ అకాడమీలుగా అభివృద్ధి చేస్తుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి ఆ క్రీడలో ప్రతిభ కలిగిన విద్యార్థులును ఈ పాఠశాలలకు

ఎంపిక చేస్తారు. అక్కడ వారికి ప్రత్యేక శిక్షణ అందించబడుతుంది (ఇది పిల్లర్ 3లో మరింతగా వివరించబడింది).

**SATG** ప్రతి సంవత్సరం జరిగే ముఖ్య కార్యక్రమాలైన 'సిఎం కప్' వంటి పోటీల ద్వారా ప్రతిభను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా యువ క్రీడావృద్ధిని ప్రోత్సహిస్తుంది. **SATG, YISA**తో కలిసి, గ్రామ స్థాయి, పాఠశాల స్థాయి నుండి ప్రొఫెషనల్ స్థాయి వరకు ఉన్న అందరు ఆటగాళ్లు, శిక్షకులు మరియు ఇతర సిబ్బందికి సంబంధించిన సమగ్ర రాష్ట్ర క్రీడా సమాచారాన్ని అభివృద్ధి చేసి నిర్వహిస్తుంది.




SATG జిల్లా స్థాయి క్రీడా ప్రాధికార సంస్థలు / జిల్లా స్థాయి కమిటీలను పునరుత్తేజితం చేస్తూ, స్థానిక గవర్నెన్స్ మరియు ప్రతిభ గుర్తింపును బలోపేతం చేస్తుంది. ఈ చర్యకు జిల్లా కలెక్టర్ నాయకత్వం వహిస్తారు. ఈ పరిపాలన నిర్మాణం, Sports Hub of Telangana పాలక మండలి నిర్మాణంతో సమానంగా ఉండి, స్థానిక క్రీడా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మరియు పర్యవేక్షించడం చేస్తుంది. కమిటీల్లో ప్రముఖ క్రీడాకారులు, స్థానిక వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు మరియు సామాజిక సంస్థల ప్రతినిధులు ఉంటారు. అదనంగా, గ్రామ, కమ్యూనిటీ స్థాయిలలో క్రీడా శిక్షణ మరియు వినోదం కోసం క్రీడా

మైదానాలు ఏర్పాటు చేస్తారు. కమిటీలు, కమ్యూనిటీ స్థాయి కార్యకలాపాలు నిర్వహించడానికి మరియు మైదానాలను సంరక్షించడానికి స్వయం సహాయక బృందాల (ఎస్‌హెచ్‌జిలు) మద్దతు తీసుకోవచ్చు.

- **క్రీడా సమాఖ్యలు/ఫెడరేషన్లతో సమన్వయం:** SATG గుర్తింపు పొందిన క్రీడా సమాఖ్యలు మరియు జాతీయ క్రీడా సమాఖ్యలతో (NSFలు) కలిసి రాష్ట్రం కోసం ఏకీకృత వార్షిక టోర్నమెంట్ క్యాలెండర్‌ను అభివృద్ధి చేస్తుంది. ఇది ముఖ్యమంత్రి కప్ (CM కప్)తో పాటుగా జాతీయ, ప్రాంతీయ క్రీడా పోటీల షెడ్యూల్‌లకు అనుగుణంగా వుంటుంది. ఇది క్రీడా సమాఖ్యలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా YISAలో శిక్షణా కార్యక్రమాల మెరుగుదలకు కూడా మద్దతు ఇస్తుంది. అదనంగా, వివిధ NSFలు నిర్వహించే జాతీయ శిబిరాలు, ట్రయల్స్ మరియు పోటీలలో రాష్ట్ర అథ్లెట్ల భాగస్వామ్యాన్ని SATGసులభతరం చేస్తుంది, వారికి అత్యున్నత స్థాయి శిక్షణ మరియు అనుభవం లభించేలా చూస్తుంది. ఈ ప్రయత్నాల ద్వారా, SATG తెలంగాణలో క్రీడా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది, శిక్షణా కార్యక్రమాల నాణ్యత మరియు పరిధి రెండింటిని మెరుగుపరుస్తుంది మరియు అథ్లెట్లు జాతీయ స్థాయిలో విలువైన అనుభవాన్ని పొందడంలో సహాయపడుతుంది.

- **ప్రధాన ఈవెంట్లు మరియు పోటీలను నిర్వహించడం:** SATG తెలంగాణలో జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను నిర్వహించడానికి ప్రయత్నిస్తుంది మరియు రాష్ట్రానికి క్రీడలు మరియు పర్యాటకానికి ముఖ్య కేంద్రంగా గుర్తింపు తెస్తుంది. ప్రపంచస్థాయి ఈవెంట్లను ఈ ప్రాంతానికి తీసుకురావడానికి అంతర్జాతీయ క్రీడా సంస్థలకు ఇది సహకరిస్తుంది, అంతర్జాతీయ వేదికపై దాని ఖ్యాతిని పెంచుతుంది. ఈ ప్రయత్నాలు తెలంగాణాను క్రీడలకు ప్రధాన గమ్యస్థానంగా చేస్తాయి. ప్రధాన టోర్నమెంట్లను ఆకర్షిస్తాయి మరియు క్రీడా పోటీల నిర్వహణ మరియు పర్యాటకంలో దాని ప్రాముఖ్యతను పెంచి, ప్రధాన స్థానంగా ఏర్పాటు చేయడంతోపాటు, ప్రధాన టోర్నమెంట్లను ఆకర్షించి, క్రీడా పోటీల నిర్వహణ, పర్యాటకంలో అగ్రగామిగా దీని పాత్రను పెంచడమవుతోంది.

7. **క్రీడా సమగ్రత:** తెలంగాణ క్రీడా హబ్, మోసపూరిత చర్యలు, డోపింగ్ నియంత్రణ, వయస్సు నిర్ధారణ, అవినీతి వ్యతిరేక ప్రోటోకాల్స్ వంటి చర్యల ద్వారా క్రీడా సమగ్రతను రక్షిస్తుంది. ప్రాంతీయ పరీక్షలు, డిజిటల్ వ్యవస్థలు మరియు నియంత్రణ పర్యవేక్షణతో ఈ వ్యవస్థ న్యాయం, పారదర్శకతను నిర్ధారిస్తుంది.

8. **సురక్షిత క్రీడలు మరియు సుపరిపాలన:** తెలంగాణలో శక్తివంతమైన, సురక్షితమైన క్రీడా విధానం ద్వారా సురక్షిత క్రీడలు మరియు సుపరిపాలనను చేకూర్చడమవుతుంది. ఇందులో లైంగిక వేదింపులు మరియు బెదిరింపులను ఏ మాత్రం సహించుటకు వీలులేని విధంగా గోప్యమైన ఫిర్యాదు పరిష్కార విధానం, POSH (Prevention of Sexual Harassment) అనుకూల శిక్షణ, తక్షణమే స్పందించే వ్యవస్థలు ఉన్నాయి. ఈ చర్యలు అన్ని భాగస్వాములను రక్షించి, న్యాయపరమైన, పారదర్శక, బాధ్యతాయుత క్రీడా వాతావరణాన్ని కల్పిస్తాయి.



## 2వ ప్రధాన అంశం -క్రీడల వ్యవస్థ

- **ఆర్థిక వృద్ధిని నడిపే సుస్థిరమైన క్రీడల వ్యవస్థ:** ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం మధ్య భాగస్వామ్యాలను కల్పించి, పెట్టుబడి, ఆవిష్కరణ, సమన్వయ చర్యలను అందించి, అన్ని స్థాయిల్లో క్రీడల అభివృద్ధికి దోహదపడే సహకార క్రీడల వాతావరణాన్ని నిర్మిస్తాం.
- **అందరికీ సమానమైన, సమానత్వంతో కూడిన ప్రవేశం:** మహిళలు, పారా అథ్లెట్స్, మరియు తక్కువ ప్రాతినిధ్యం ఉన్న సమాజాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు, సరళమైన ప్రవేశ పథకాలు మరియు ప్రత్యేక మద్దతు ద్వారా, క్రీడలు అందరికీ అందుబాటులో ఉండేలా, సమానత్వంతో మరియు ప్రతినిధిత్వంతో ఉండేలా చూసుకుంటాం.
- **శారీరక అక్షరాస్యతను విద్యారంగం మరియు సమాజంలో పొందుపరచటం:** పాఠశాలలు, కళాశాలలు మరియు సమూహ కార్యక్రమాలలో క్రీడలు మరియు విలువల ఆధారిత వ్యాయామ శిక్షణను జతచేసి, జీవితకాలం పాటు క్రీడల్లో పాల్గొనడాన్ని ప్రోత్సహించి, సమగ్ర అభివృద్ధిని కలిగించి, రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేస్తాం.

క్రీడల హబ్ రాష్ట్రంలో వివిధ భాగస్వాములందరిని కలిపి క్రీడల అభివృద్ధికి అన్ని స్థాయిల్లో సహకరించి, పెట్టుబడి పెట్టి, పనిచేయడానికి అనువైన పరిస్థితులను సృష్టించడం ద్వారా శక్తివంతమైన క్రీడల వ్యవస్థను అభివృద్ధి చేస్తుంది:

### 1. క్రీడల ద్వారా సామాజిక అభివృద్ధి, ఐక్యత మరియు సమగ్రతను ప్రోత్సహించడం

తెలంగాణలో ఆరోగ్యం, శ్రేయస్సు మరియు సామాజిక సమగ్రతను అన్ని వర్గాల ప్రజలకి క్రీడలు మరియు శారీరక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ప్రజలు శారీరకంగా క్రియాశీలకంగా ఉండడానికి, క్రీడాకారులకు మద్దతు ఇవ్వడానికి, క్రీడల్లో జీవితాంతం పాల్గొనడానికి ప్రోత్సహించబడతారు. దీనిలో భాగంగా, ప్రతి వ్యక్తి కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామాలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం

చేయబడుతుంది. పౌర సమాజం ప్రైవేట్‌రంగం మరియు సంఘాలు కలిసి రాష్ట్ర సామాజిక-సాంస్కృతిక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, క్రీడలను విస్తృత సామాజిక ఆర్థిక అభివద్ధికి ఉపయోగించే స్వేచ్ఛాయుత నమూనాలను రూపొందించడానికి భాగస్వామ్యం చేయడం జరుగుతుంది.

**2. అవగాహన, చేరుకోవడం:**

సుదూరంగా ఉన్న, సౌకర్యాలు లేని ప్రాంతాలకు చేరడానికి అవుట్‌రీచ్ ప్రోగ్రాంలను నిర్వహిస్తూ, క్రీడా భాగస్వామ్యం, దాని ప్రయోజనాలను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ ప్లాట్‌ఫారంను ఉపయోగిస్తుంది. అందరి కోసం క్రీడలలో, శారీరక శ్రమలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ, రాష్ట్రవ్యాప్త ప్రచారాల ద్వారా ప్రముఖ క్రీడా ప్రముఖులతో భాగస్వాముల ద్వారా ప్రజలను వినియోగించడమవుతుంది. అదనంగా, క్రియాశీలక భాగస్వామ్య సంస్కృతిని, తెలంగాణ అంతటా క్రీడల విస్తరణను పెంపొందిస్తూ, స్థానిక ప్రతిభను, ఉత్తమ సామాజిక ప్రమేయాన్ని ప్రాంతీయ క్రీడోత్సవాలు, కమ్యూనిటీ గేమ్స్ కనబరుస్తాయి.

**3. శారీరక అక్షరాస్యతకు ఆధారం: చురుకైన పాఠశాలలు మరియు ఉన్నత విద్యాసంస్థలు**

క్రీడలు మరియు యువజన అభివృద్ధి శాఖ, విద్యా శాఖ మరియు YIPESU కలిసి పాఠశాలలు మరియు కళాశాలల్లో శారీరక అక్షరాస్యత మరియు క్రీడలను ప్రధాన భాగంగా చేర్చుతాయి. ప్రతి విద్యార్థి క్రీడలను తప్పనిసరిగా ఆడాలి, వారి నేపథ్యం ఏదైనా పాఠశాలలు శారీరక విద్యకు ప్రాధాన్యతనిస్తూ, తద్వారా విద్యార్థులకు క్రీడలను విస్తృతంగా పరిచయం చేయడానికి క్రమం తప్పకుండా నిర్వహిస్తాయి. ఒలింపిక్ తత్వశాస్త్రానికి అనుగుణంగా, క్రీడా విద్యా పద్ధతులు మరియు విలువలపై ఆధారపడి, జీవన నైపుణ్యాలు, శ్రేయస్సు మరియు జీవితాంతం వ్యాయామ కార్యకలాపాల్లో పాల్గొనడం కోసం ఒక పాఠ్యక్రమాన్ని అమలు చేస్తారు.

సమానమైన అవకాశాల కోసం, సామాజిక, ఆర్థిక, భౌగోళికంగా వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న పాఠశాలలకు ప్రాథమిక క్రీడా సామగ్రి మరియు దుస్తులతో కూడిన కిట్ (Sports in a Box) పంపిణీ చేయబడుతుంది. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన

విద్యార్థులకు అదనపు శిక్షణ మరియు చదువులలో మద్దతు అందజేయబడుతుంది, తద్వారా చదువులో ఉన్న లోటును తగ్గించవచ్చు. అలాగే, వారి క్రీడా విజయాలు విద్యార్థుల పాస్ సర్టిఫికెట్లపై అధికారికంగా గుర్తింపు పొందుతాయి, దీని ద్వారా క్రీడలు ప్రధాన విద్యలో అర్థవంతంగా మమేకమవుతాయి.

YIPESU మద్దతుతో, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల (PETs) నాణ్యత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయులు లేని పాఠశాలల్లో, స్థానిక క్రీడాకారులు మరియు శిక్షణ పొందిన యువకులను, వాలంటీర్లను నియమించి, క్రీడా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పాఠశాలలకు తమ సొంత మౌలిక వసతులు లేని పక్షంలో స్థానిక క్రీడా మైదానాలను ఉపయోగించుకునేలా అనుమతిస్తారు.

4. **క్రీడలో అంతర్భాగం**

వయసు, జాతి, వర్గం, లింగ లేదా సామర్థ్య భేదం లేకుండా వ్యక్తులందరికీ క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉండేలా సమగ్ర విధానాన్ని నిర్ధారిస్తారు. పారా-అథ్లెట్స్ మరియు మేధస్సు సంబంధిత వైకల్యంతో ఉన్న వ్యక్తులకు ప్రత్యేక శిక్షణ, పరికరాల లభ్యత, పోటీ అవకాశాలు కల్పిస్తారు. పారా క్రీడాకారుల కోసం 'ఈజీ యాక్సెస్ స్కీమ్' ద్వారా డాక్యుమెంటేషన్ మరియు ప్రక్రియలను సులభతరం చేస్తారు. క్రీడలలో మహిళల ప్రదర్శనకు మీడియా ద్వారా ప్రచారం కల్పించటం, మహిళా క్రీడా రాయబారులకు నియమించటం, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా వారిని ప్రోత్సహిస్తారు. రిటైర్మెంట్ తర్వాత ప్రత్యామ్నాయ కెరీర్‌ను కల్పించడానికి మాజీ మహిళా అథ్లెట్లకు నాయకత్వ శిక్షణను కూడా YIPESU అందిస్తుంది.

5. **క్రీడా పరిశ్రమ – తయారీ, సాంకేతికత, వైద్యం పర్యాటకం:**

క్రీడా సంబంధిత తయారీలు, సాంకేతికత, వైద్యం, పర్యాటక రంగాల్లో, జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విజన్‌కి

మద్దతుగా రాష్ట్రంలో క్రీడా సామాగ్రికోసం ఒక ప్రత్యేక తయారీ మండలాన్ని రాష్ట్రం ఏర్పాటు చేస్తుంది. నిర్వహక విశ్లేషణలు, బయోమెకానిక్స్, ఫ్యాన్ ఎంగేజ్‌మెంట్, బ్రాడ్ కాస్టింగ్ ఇతర సంబంధిత రంగాలలో కట్టింగ్ – ఎడ్జ్ సొల్యూషన్స్‌ని అభివృద్ధి చేస్తూ అంకుర సంస్థలకు మద్దతునివ్వడం ద్వారా తెలంగాణ క్రీడా–సాంకేతిక ఆవిష్కరణలను కూడా ప్రోత్సహిస్తుంది. సమాంతరంగా, ఆసుపత్రులు, వైద్య కళాశాలల భాగస్వామ్యంతో క్రీడా వైద్యం కోసం సమగ్ర పర్యావరణ వ్యవస్థను కూడా రాష్ట్రం ఏర్పాటు చేస్తుంది. అదనంగా, క్రమబద్ధమైన కార్యక్రమాలు, అంకుర సంస్థలకు ప్రోత్సాహకాలు, పన్ను ప్రయోజనాలు, వ్యూహాత్మక ప్రభుత్వ – ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా స్థానిక క్రీడలు, సాహసవంతమైన పర్యాటకాన్ని ప్రోత్సహించడమవుతుంది.



## అంశం 3 –దీర్ఘకాలిక క్రీడాకారుడి అభివృద్ధి (LTAD)

- **వ్యక్తిగతీకరించిన దీర్ఘకాలిక క్రీడాకారుడి అభివృద్ధి:** నిర్మాణాత్మక క్రీడాకారుడి వృద్ధికి మద్దతునిస్తూ తగిన వయస్సు – నైపుణ్య – ఆధారిత శిక్షణను క్రమబద్ధ అంచనాలతో దశ–నిర్దిష్ట ఎల్‌టిఎడి కార్యక్రమాలను అందిస్తుంది.
- **సమగ్రమైన సమానమైన ప్రతిభ గుర్తింపు, మెరుగుపరచడం:** నైవాసిక క్రీడా పాఠశాలల దశల వారీ విస్తరణ, ప్రత్యేక నైవాసిక పాఠశాల క్రీడా అకాడమీలను ప్రవేశపెట్టడం ద్వారా సత్వరంగా ప్రతిభను పెంపొందింపచేయడానికి వీలు కల్పించడమవుతుంది.
- **పనితీరు – ఆధారిత శిక్షణ (కోచింగ్), పోటీతత్వ వ్యవస్థ:** వివిధ స్థాయిలలో ముఖ్యమంత్రి కప్ వంటి కార్యక్రమాలు అధిక – సామర్థ్య క్రీడాకారులను గుర్తిస్తాయి. వీరికి అధిక - పనితీరు శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ సమగ్రత ద్వారా మద్దతునివ్వడమవుతుంది.

క్రీడాకారుని శారీరక, మానసిక, భావోద్వేగ సామాజిక అభివృద్ధికి అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు నిర్మాణాత్మక దశల వారీ విధానాన్ని 'దీర్ఘకాలిక అథ్లెట్ అభివృద్ధి నమూనా' (ఈ క్రింది చిత్రం [1234]) రూపొందించబడింది. పోటీతత్వ దశల (శిక్షణ నుండి శిక్షణ, శిక్షణ నుండి పోటీ, శిక్షణ నుండి గెలుపు) ద్వారా బాల్యం నుండి (క్రియాశీలక ప్రారంభం, ప్రాథమిక అంశాలలో) నుండి జీవితకాల కార్యకలాపాల (యాక్టివ్ ఫర్ లైఫ్) పురోగతికి మద్దతునిస్తుంది. ఆయా వయస్సులకు తగినట్లుగా శిక్షణా పోటీ పనితీరుకు అనుగుణంగా ప్రతిదశలో సముచిత మార్గనిర్దేశాన్ని అందించడం జరుగుతుంది.




1. విల్లెమన్, పి. (2005), ఎలైట్ అథ్లెట్‌ల కేరీర్ డెవలప్‌మెంట్: క్రీడా మానసిక దృక్పదం. కైనేషియాలజీ, ఒపాటిజా, క్రోషియా పై 4వ అంతర్జాతీయ శాస్త్రీయ సమావేశం ప్రొసిడింగులలో (పిపి. 622-627).
2. అథ్లెటిక్ కెనడా (ఎస్.డి.). దీర్ఘకాలిక అథ్లెట్ అభివృద్ధి (ఎల్‌టిఎడి) నమూనా.
https://athletics.ca/wpcontent/uploads/2025/01/LTDA EN.pdf
3. వర్గీస్, ఎం., రూపారెల్, ఎస్., &లాబెల్లా, సి.(2022) యువ అథ్లెట్ అభివృద్ధి నమూనాలు: ఒక వివరణాత్మక సమీక్షా. క్రీడా ఆరోగ్యం, 14(1), 20-29.
https://doi.org/10.1177/19417381211055396
4. బెయిలీ, ఆర్., ఫోర్డ్, పి., మెక్ నమారా, ఎ., &పియర్స్, జి.(2010). క్రీడలో పాల్గొనేవారి అభివృద్ధి : ఒక విద్యాపరమైన సమీక్షా (పిపి 19-24), లీడ్స్: స్పోర్ట్స్ కోచ్ యు.కె.

సుస్థిరమైన క్రీడా పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి అట్టడుగు స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు ఎల్లలులేని మార్పు అనేది కీలకం. జాతీయ అంతర్జాతీయ ప్రాతినిధ్యం కోసం మార్గాన్ని సృష్టిస్తూ, ఉన్నత స్థాయిలో పోటీకి అవసరమైన శిక్షణ, వనరులు అవకాశాలను ప్రతిభ కలిగిన క్రీడాకరులకు ఆయా సంస్కృతుల శ్రేష్టతను ఇముడ్చుకోవడాన్ని వృద్ధి చేస్తుంది.

తెలంగాణలో, క్రీడలలో ప్రవేశించి నిలదొక్కుకొని, అభివృద్ధి చెందడానికి బాలికలు, మహిళలను ప్రోత్సహించడంపై సమాన దృష్టితో విస్తృతంగా అందుబాటులో ఉండటం, భాగస్వామ్యానికి ఎల్‌టిఎడి నమూనాను అనుసరించడమయింది. సామర్థ్యం, ప్రతిభతోపాటు నిరూపితమైన ప్రతిభ గుర్తించి, అభివృద్ధి చేయడంపై దృష్టిసారించడమవుతుంది. శిక్షణతో విద్యను కూడా సమతుల్యం చేయడానికి క్రీడాకారులకు సహాయమందించడానికి విద్యా, కేరీర్ మద్దతును కూడా సమగ్రపరుస్తుంది. ప్రతి క్రీడాకారుని దశ, నైపుణ్య స్థాయి, లక్ష్యాల ప్రాతిపదికన రెగ్యులర్ ఫిట్‌నెస్, నైపుణ్య అంచనాలను శిక్షణను వ్యక్తిగతీకరిస్తాయి (పర్సనలైజ్ చేస్తాయి). అదనంగా SATG, YISA అభివృద్ధిచేసి, నిర్వహించే రాష్ట్ర క్రీడా రిపోజిటరీ ప్రతి LTAD దశ ద్వారా అథ్లెట్ల వృద్ధిని ట్రాక్ చేసి, మార్గనిర్దేశం చేస్తుంది.

**తెలంగాణలో LTAD ఫ్రేంవర్క్ కీలక అంశాలలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి:**

1. **క్రీడా పాఠశాలలు:**

   ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వం నిర్వహించే మూడు నైవాసిక క్రీడా పాఠశాలలు: హకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్‌లలో ఉన్నాయి. అథ్లెటిక్ ప్రతిభను బాల్యంలోనే గుర్తించి, పెంపొందింపచేయడంలో కీలకమైన పాత్రను పోషిస్తాయి. ఈ సంస్థలు 6 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల పిల్లలకు అందుబాటులో ఉంటూ విద్య, క్రీడా శిక్షణ సమగ్ర నమూనాను అందిస్తాయి. ఉదయం, సాయంత్రం స్పోర్ట్స్ సెషన్స్, పగటి పూట విద్యాపరమైన తరగతులతో ఒక నిర్మితమైన రోజువారీ దినచర్యను విద్యార్థులు అనుసరిస్తారు. వారికి గుర్తించబడిన క్రీడా రంగాలలో శిక్షణనిచ్చి, వారి శారీరకాభివృద్ధికి మద్దతుగా పోషకాలు అధికంగా ఉన్న ఆహారాన్ని అందించడమవుతుంది. కఠినమైన ప్రక్రియ ఆధారంగా ఈ పాఠశాలలకు ఎంపిక చేయడమవుతుంది. ఇందులో అధిక సామర్థ్యం ఉన్న వారిని మాత్రమే చేర్చుకొనేలా చేయడానికి సాంకేతిక పరీక్షలు నిర్వహింపబడుతాయి.

రాష్ట్ర అథ్లెటిక్ అభివృద్ధి పర్యావరణ వ్యవస్థను మరింతగా అందుబాటులో ఉంచి, విస్తృతం చేయడానికి, గిరిజన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఒక ప్రత్యేక క్రీడా పాఠశాలతోపాటు దశల వారీగా మునుపటి ప్రతి జిల్లాలో ఒక క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది. యుక్తవయస్సు నుండే అధిక – సామర్థ్యంగల అథ్లెట్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలనే దృష్టితో ఈ కొత్త, ప్రస్తుత పాఠశాలలు వైఐపిఇఎస్‌యుకి ఫీడర్ సంస్థలుగా పనిచేస్తాయి. క్రీడా సంబంధిత పాఠ్యాంశాలను పెంచడం, అధిక పనితీరు శిక్షణ నమూనాలను కల్పించడానికి వైఐపిఇఎస్‌యు సహకారాన్ని కోరడమయింది. ప్రతి విద్యార్థిని రెండు క్రీడలలో – ఒకటి వ్యక్తిగతం, మరొకటి జట్టు క్రీడలలో శిక్షణ నివ్వడమవుతుంది. తద్వారా వారు మెరుగుదలకు అనుగుణంగా సరళతను, ప్రత్యేకతను కల్పించడమవుతుంది. ఈ విజన్‌కు వీలుగా, ఆధునిక శిక్షణకు మద్దతుగా, అగ్రశ్రేణి కోచ్‌లు, సిబ్బంది నియామకం, శిక్షణ, నైవాసిక మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రస్తుత, ప్రతిపాదిత రెండు పాఠశాలలకు పెంచిన నిధులను కేటాయించడమవుతుంది.

2. **పాఠశాల – స్థాయి ప్రతిభ గుర్తింపు, నైవాసిక పాఠశాల క్రీడా అకాడమీలు:**

పిల్లలలో క్రీడా సంస్కృతిని పెంపొందింపచేసేందుకు పాఠశాలలు అత్యంత సమర్థవంతమైనవి క్రీడలను బాల్యంలోనే ప్రవేశపెట్టి, ఆరోగ్యాన్ని పెంపొందించి, యువ ప్రతిభను గుర్తించడానికి సహజంగానే ఒక వ్యవస్థను అందిస్తాయి. ప్రతి విద్యార్థికి పాల్గొనే అవకాశాన్ని కల్పించాలని, ప్రతిభ ఉన్నవారికి మరింత మద్దతు ఇవ్వబడుతుందనే సూత్రాన్ని రాష్ట్రం విశ్వసిస్తుంది.

తెలంగాణ సామాజిక సంక్షేమ నైవాసిక విద్యా సంస్థలు (TSWREIS), తెలంగాణ గిరిజన సంక్షేమ నైవాసిక విద్యా సంస్థలు (TTWREIS), మహాత్మా జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నైవాసిక విద్యా సంస్థలు (MJPTBCWREIS), తెలంగాణ మైనారిటీల నైవాసిక విద్యా సంస్థలు (TMREIS) క్రింద ప్రస్తుత ఎంపిక సంస్థలలో విద్యాశాఖ సహకారంతో, SATG, ప్రత్యేక నైవాసిక

పాఠశాల క్రీడా అకాడమీలను ఏర్పాటు చేస్తుంది. ఈ అకాడమీలు అర్హులైన కోచ్‌లను, ప్రత్యేక శిక్షణా షెడ్యూళ్లను కల్గి ఉంటూ గుర్తించిన క్రీడా రంగాలకు అనుగుణంగా క్రీడా మౌలిక సదుపాయాల స్థాయిని పెంచడమవుతుంది.

ఖేలో ఇండియా రైజింగ్ ట్యాలెంట్ ఐడెంటిఫికేషన్ 3.0 (KIRTI 3.0) తో సమానంగా సాధారణ కొలత ప్రమాణాలను ఉపయోగిస్తూ రాష్ట్రంలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులందరికి పాఠశాల – ఆధారిత శారీరక నిర్ధారణ (అంచనా) (బ్యాటరీ ఆఫ్ టెస్ట్స్) ఉంటుంది. ప్రత్యేక క్రీడలలో సామర్థ్యాన్ని చూపుతూ రాష్ట్రమంతటి నుండి విద్యార్థులను ఈ పాఠశాలలకు కేటాయించి, అక్కడవారికి కేంద్రీకృత శిక్షణ, అభివృద్ధి మద్దతును అందించడమవుతుంది. ఈ విద్యార్థులతో సంస్థాగత జట్టులను ఏర్పాటు చేసి, పోటీల అనుభవాన్ని పెంపొందింపచేయడానికి క్రమబద్ధంగా మ్యాచ్‌లు, టోర్నమెంట్లలో పాల్గొనేలా చేయడమవుతుంది. సమతుల్య ఆహారం, శాస్త్రీయ శిక్షణ పద్ధతులు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి ఈవెంట్లలో పాల్గొనడానికి కేటాయించిన ప్రత్యేక బడ్జెట్‌తో పోషకాహారం, ధారుఢ్యముపై ప్రత్యేక దృష్టి వహించడమవుతుంది. విద్యాపరంగా విద్యార్థులు వెనుకబడకుండా ఉండేలా చూడడానికి, వారి శిక్షణ అవసరాలకు అనుగుణంగా సప్లిమెంటరీ అకాడమీ కోచింగ్‌ను కూడా వారు పొందుతారు. భవిష్య క్రీడలు, విద్యాపరంగా విజయవంతం కావడానికి పునాదిని వేస్తూ మైదానంలో మరియు తరగతి గది రెండింటిలో ప్రతిభగల విద్యార్థులు గెలుపొందే పర్యావరణాన్ని సృష్టించాలనేది ఈ సమగ్ర నమూనా లక్ష్యంగా ఉంది.

నైవాసిక పాఠశాల క్రీడా అకాడమీలలో మౌలిక సదుపాయాల నాణ్యత, క్రీడా సౌకర్యాలు, కోచింగ్ ప్రమాణాలను, విద్యా సంస్థలన్నింటిలో విద్యార్థుల భాగస్వామ్య స్థాయిలను క్రమబద్ధంగా అంచనావేసేలా చూడడానికి, ప్రత్యేక పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయడమవుతుంది.

3. **సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (సిఓఇఎస్):**

కేంద్ర ప్రభుత్వ ఖేలో ఇండియా పథకం క్రింద సంబంధిత జాతీయ క్రీడా సమాఖ్యల మద్దతుతో కీలకమైన క్రీడల కోసం సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను (సిఓఇ) ని ఏర్పాటు చేయాలని కూడా రాష్ట్రం భావిస్తోంది.

4. **క్రీడా విజ్ఞాన శాస్త్రాన్ని ఇతర విషయాలతో అనుసంధానించడం:**

క్రీడాకారుని పనితీరు, ఆరోగ్యం (మానసిక ఆరోగ్యంతోపాటు) పోషకాహారం, గాయాల నివారణ, రికవరీపై దృష్టిసారించి, ప్రతిభను పెంపొందించేయడంలో క్రీడా విజ్ఞాన శాస్త్రాన్ని వినియోగించాలనేది రాష్ట్ర లక్ష్యం. ఉత్తమ క్రీడాకారులు మెరుగుపడేంత వరకు వారికి అందుబాటులో ఉండేలా క్రీడా వైద్యం, పునరావాసం, బయోమెకానిక్స్, పోషకాహారం, మానసిక శాస్త్రాలలో స్పోర్ట్స్ సైన్సు సెంటర్‌లు / ల్యాబోరేటరీలు (రాష్ట్రంలోని YIPESU, ఇతర సంస్థలు) ప్రత్యేక సేవలను అందిస్తాయి. వాటిలో ఈ క్రింది అంశాలు ఉన్నాయి:

- శారీరక వ్యాయామం, క్రీడా పోషకాహార ల్యాబ్, క్రీడాకారుల కోసం శిక్షణ రికవరీ, పనితీరును మెరుగుపరుస్తూ మానవ శరీర ధర్మశాస్త్రం, పోషణను అధ్యయనం చేస్తుంది.
- **క్రీడా మానసిక శాస్త్ర ప్రయోగశాల** పునరావాస, పనితీరును పెంచుతూ ఆందోళన, ఏకాగ్రత, విశ్వాసంతోపాటు మానసిక నైపుణ్యాల శిక్షణపై దృష్టిసారిస్తుంది.
- **బయోమెకానిక్స్ ప్రయోగశాల** సామర్థ్యాలను గుర్తిస్తూ, దిద్దుబాటు చర్యలను సూచిస్తూ క్రీడాకారులను విశ్లేషించడానికి మోషన్ క్యాప్చర్, ఇఎంజి సిస్టమ్స్, ఫోర్స్‌ప్లేట్‌లను ఉపయోగిస్తుంది.
- **కంప్యూటర్ సెంటర్** ఆధునిక గణాంక పరికరాలతో క్రీడా విశ్లేషణ పరిశోధనకు మద్దతునిచ్చి, ఇతర కోర్సుల కోసం సాధారణ కంప్యూటర్ విద్యను అందిస్తుంది.

శిక్షణ, గాయాల నివారణ, క్రీడాకారుల పర్యవేక్షణలో పరిశోధన సంస్థలు, ఇతర సంస్థల మధ్య భాగస్వామ్యం టెక్నాలజీ, ఆవిష్కరణలను ప్రవేశపెడుతుంది. అదనంగా, తెలంగాణ క్రీడా కార్యక్రమాలన్నింటిలో స్పోర్ట్స్ సైన్స్ అవగాహనను కల్పిస్తూ మానసిక

పరిస్థితి, పోషకాహారం, గాయాల పర్యవేక్షణపై క్రీడాకారులు, శిక్షకులు తల్లిదండ్రులకు వర్క్‌షాప్‌లను నిర్వహించడమవుతుంది.

5. **విశిష్ట క్రీడాకారులకు అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమాలు:**

ప్రస్తుత నిర్వహణ నమూనా క్రింద, ఉత్తమ అథ్లెట్‌లకు విలువైన అనుభవాన్ని అందిస్తూ, తరచుగా క్రీడా క్యాంపులను నిర్వహించడానికి అంతర్జాతీయ కోచ్‌లను తీసుకురావడమవుతుంది. విశిష్ట క్రీడాకారులకు తమ నైపుణ్యాలు, పనితీరును పెంపొందించుకునేందుకు అనుమతిస్తూ, ప్రపంచ స్థాయి శిక్షణకు ఈ క్యాంపులు అవకాశం కల్పిస్తాయి. క్రమబద్ధమైన అంతర్జాతీయ శిక్షణ క్యాంపులను కూడా నిర్వహించి, జాతీయ అంతర్జాతీయ క్రీడా పోటీలలో తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా వారికి సహాకరిస్తూ ఆధునిక శిక్షణ విధానాలు, పోటీ వాతావరణాన్ని అథ్లెట్‌లకు కల్పించేలా చేస్తూ, ఇతర దేశాలలో అంతర్జాతీయ పోటీలలో భాగస్వామ్యానికి వీలు కల్పించచడమవుతుంది. అదనంగా పోటీతత్వ క్రీడలలో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడానికి మాజీ అథ్లెట్ల నుండి ప్రత్యేక క్యాంపులు, అనుభవజ్ఞులచే మార్గదర్శక కార్యక్రమాలను అమలు చేయడమవుతుంది.

6. **వైద్యసాయం,మానసిక ఆరోగ్య అవగాహన:**

ఏదేని పెద్ద ఆర్థిక దుస్థితుల నుండి క్రీడాకారులను కాపాడడానికి గాయాలు, ఆటంకాలు ఎదురైనప్పుడు, భావోద్వేగ బాధలకు రాష్ట్రంలోని క్రీడాకారులు, సిబ్బందికి క్రీడా బీమా, మెడిక్లెయిం వంటి మద్దతును కల్పించచడమవుతుంది. రాష్ట్రం నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు ఉచిత వైద్య సంరక్షణను కూడా కల్పించి, వారి రికవరీ, భవిష్యతులో పాల్గొనడానికి రాష్ట్ర ప్రభుత్వం సహాకరిస్తుంది. SATG, పెద్ద ఆసుపత్రుల మధ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా దీనిని అమలు చేయడమవుతుంది.

ఒత్తిడులను అధిగమించి, క్రీడలలో నిలదొక్కుకోవడానికి క్రీడాకారులకు సహాకరించేందుకు తెలంగాణ, మానసిక ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించి, మానసిక సాయాన్ని అందిస్తుంది.

## 7. **పోటీలు, ఈవెంట్లు:**

తెలంగాణ అంతటా ఉత్సాహవంతమైన క్రీడా సంస్కృతిని పెంపొందించానికి వార్షిక ముఖ్యమంత్రి 'కప్ (సిఎం కప్) తో పాటు అట్టడుగుస్థాయి కార్యక్రమాలు, పోటీలను SATG నిర్వహిస్తుంది. విస్తృతంగా పాల్గొనడానికి, విజిబిలిటిని పెంచడానికి ప్రాంతీయ పోటీలను విస్తృతం చేస్తూ తమ ప్రతిభను కనబరచడానికి యువ క్రీడాకారుల కోసం నిర్మాణాత్మక వేదికను ఈ పోటీలు అవకాశం కల్పిస్తాయి. రాష్ట్రమంతటా క్రీడా అభివృద్ధిని సుస్థిరం చేయడంతోపాటు యువ ప్రతిభను గుర్తించడంలో ఇతర స్థానిక టోర్నమెంట్‌తో పాటు సిఎం కప్ కీలక పాత్ర పోషిస్తాయి.

మండల స్థాయి నుండి ప్రారంభిస్తూ, జిల్లా, రాష్ట, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల ద్వారా పురోగతి సాదిస్తూ నిర్మాణాత్మక ఐదు – దశల పోటీ ఫ్రేంవర్క్‌ను సిఎం కప్ అనుసరిస్తుంది. గ్రామీణ, సంస్థాగత స్థాయిలలో రెగ్యులర్ ఫీడర్ కమ్యూనిటీ టోర్నమెంట్లు, అంతర్ పాఠశాల స్థాయి పోటీలను క్రియాశీలకంగా ప్రోత్సహించడమవుతుంది. సిఎం కప్ రాష్ట్ర స్థాయి విజేతలు, రాష్ట్రంలోని ప్రతిభగల క్రీడాకారులు (స్పోర్ట్స్ కోటా) రిజర్వేషన్‌లకు అర్హులవుతారు.

మారుమూల ప్రాంతాల క్రీడాకారుల ప్రతిభ గుర్తింపు మార్గాలను మరింతగా విస్తృతం చేసి, సంస్థాగత స్థాయి భాగస్వామ్యాన్ని పెంచడానికి రాష్ట్ర వ్యాప్త అంతర్ పాఠశాలల, అంతర్ కళాశాలల పోటీలను SATG ప్రోత్సహిస్తుంది.



అదనంగా, అన్ని స్థాయిలలో పోటీలను నిర్వహించడానికి గుర్తింపు పొందిన క్రీడా సంస్థలకు SATG నగదు సాయాన్ని అందిస్తుంది. రాష్ట్రంలో క్రీడలను మరింతగా ప్రోత్సహిస్తూ, జాతీయ క్రీడా సమాఖ్యలను (NSFS), ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ (IOA), యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వశాఖ (MYAS) నిబంధనలను అనుసరించి క్రీడాపోటీలను సులభతరం చేయడంలో ఈ మద్దతు సహకరిస్తుంది. రాష్ట్రంలో కబడ్డీ వంటి సాంప్రదాయ క్రీడలను అధికారిక పోటీలలో చేర్చడం ద్వారా రాష్ట్రమంతటా స్థానిక సంస్కృతిని పరిరక్షించడానికి సహాయపడి, క్రీడా ప్రవృత్తిని విభిన్నతను కల్పించడానికి సాధ్యమవుతుంది.



## అంశం 4 –మౌలిక సదుపాయాలు

- **అథ్లెట్‌ల అభివృద్ధికి మౌలిక సదుపాయాలను పెంచడం:** దీర్ఘకాలిక సుస్థిరత, సమర్థవంతమైన నిర్వహణ కోసం PPP నమూనాలను ఉపయోగిస్తూ, అట్టడుగు స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు క్రీడాకారుల వృద్ధికి సహకరించడానికి క్రీడా సంస్థల నెట్‌వర్క్ దశల వారీ, సమతుల్య విస్తరణ.
- **మెరుగైన యాక్సెసబిలిటి, ఇంక్లూజివిటి:** ఇంక్లూసివ్, యాక్టివ్ డిజైన్ సూత్రాలను అనుసరిస్తూ ఆధునిక సదుపాయాలను విశ్వవ్యాప్తంగా సులభంగా అందుబాటులో ఉంచడం మరియు భద్రతను కల్పించడం.

స్పోర్టింగ్ ఎక్సలెన్స్, ఉత్సాహవంతమైన క్రీడా సంస్కృతి దార్శనికతను సాధించడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి రాష్ట్రానికి అత్యంత ప్రాధాన్యమైనది. ఈ ప్రణాళికబద్ధ మౌలిక సదుపాయాలలో స్టేడియంలు, శిక్షణ సదుపాయాలు, అథ్లెటిక్ – సెంట్రిక్ విద్యా సంస్థలు, క్రీడా కాంప్లెక్సులు, సామూహిక ఆటస్థలాలు ఉన్నాయి. క్రీడల అందుబాటును విస్తృతం చేయడానికి, ప్రపంచ స్థాయి శిక్షణా పర్యావరణాన్ని కల్పించడానికి, రాష్టమంతటా వివిధ స్థాయిలలో పోటీలకు అతిథ్యమిచ్చేలా చూడడానికి ఈ సదుపాయాలు అత్యవసరం.

క్రీడలలో రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శవంతంగా ఉంచాలనే ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో అధిక నాణ్యతగల క్రీడా సదుపాయాలను ఏర్పాటు చేయడమవుతుంది. ఈ ఆధునిక మౌలిక సదుపాయాల ఉద్దేశం మౌలిక సదుపాయాల నాణ్యతను పెంచడమే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి తెలంగాణను ఒక ప్రధాన గమ్యస్థానంగా ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతమున్న సదుపాయాలను పెంచడంతోపాటు తెలంగాణ స్పోర్ట్స్ హబ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్దిష్ట క్రీడల ప్రజాదరణ ఆధారంగా దశల వారీగా కొత్త మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది.

### 1. అథ్లెట్ల అభివృద్ధికి సంస్థల అభివృద్ధి మరియు సమగ్రీకరణ

రాష్ట్రం అంతటా ప్రధాన క్రీడా మౌలిక సదుపాయాలను సమతుల్యంగా, సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ఒక సమన్వయమైన ప్రణాళికను అమలు చేస్తుంది. ఈ ప్రణాళిక ద్వారా అన్ని స్థాయిల క్రీడాకారులు అభివృద్ధికి అవసరమైన సదుపాయాలు సులభంగా అందుబాటులో ఉండేలా, సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చూసుకోవడం జరుగుతుంది. ప్రధాన మౌలిక సదుపాయాల్లో YIPESU, YISA హబ్ &స్పోక్స్, క్రీడా పాఠశాలలు, నివాస క్రీడా అకాడమీలు, క్రీడా విజ్ఞాన కేంద్రాలు/ప్రయోగశాలలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, అలాగే గ్రామ, కమ్యూనిటీ స్థాయి సదుపాయాలు ఉంటాయి.

119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు అభివృద్ధి అవుతున్నాయి, ఈ ప్రాంతాల్లో కొన్ని ఇప్పటికే నిర్మాణం పూర్తయ్యాయి. ఈ సదుపాయాలు స్థానిక కమ్యూనిటీ కోసం క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి, యువతకు అవకాశాలను సృష్టించడానికి, పునాది స్థాయి ప్రతిభను అభివృద్ధి చేసేందుకు సేవలందిస్తాయి. ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగర కేంద్రాలలో ప్రొఫెషనల్ మరియు ప్రేక్షకులకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు ప్రస్తుతం ఉన్న స్టేడియాల మరమ్మతులు మరియు నూతన, అధునాతన, బహుళ ప్రయోజనాల స్టేడియాలు నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టనుంది.

### 2.సుస్థిర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు (PPP)

రాష్ట్రంలోని ప్రస్తుత క్రీడా సదుపాయాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఇందులో నిర్వహణ లోపాలు, తగిన బడ్జెట్ లేమి, సదుపాయాల తక్కువ వినియోగం, ప్రాథమిక సేవల లేమి, పాత సాంకేతికత మరియు నిలకడలేని నిర్వహణ నమూనాలు వంటి అంశాలు చేరి ఉంటాయి. ఈ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి క్రీడల మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి, విస్తరించడానికి రాష్ట్రం ఒక వ్యూహాత్మక యంత్రాంగంగా PPP విధానాన్ని అనుసరించడమవుతుంది. ఈ మోడల్ ద్వారా ప్రైవేట్‌రంగం యొక్క నైపుణ్యం, పెట్టుబడి, నిర్వహణ సామర్థ్యాలను ఉపయోగించి, ప్రభుత్వ యాజమాన్యాన్ని కాపాడుతూ, సమాజానికి దీర్ఘకాల ప్రయోజనం అందించేలా

చర్యలు అందిస్తుంది. సౌకర్యాల స్వభావం, పరిధి ఆధారంగా ప్రధానంగా రెండు నమూనాలను అనుసరించడమవుతుంది.

- **ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (O&M) కాంట్రాక్టులు** -ప్రైవేటు సంస్థలు నిర్దిష్ట వ్యవధి కోసం ప్రస్తుత సదుపాయాలను నిర్వహిస్తాయి. ప్రభుత్వ యాజమాన్యం కొనసాగుతుంది. దీని ద్వారా నిర్వహణలో నైపుణ్యం పెరుగుతుంది, సేవల నాణ్యత మెరుగుపడుతుంది. ప్రభుత్వ రంగంపై భారాన్ని తగ్గిస్తుంది. సజావుగా నిర్వహణ, మెరుగైన అమలు అవసరమైన ఈ మోడల్ మినీ స్టేడియాలు మరియు మధ్యస్థాయి మౌలిక సదుపాయాలకు అనుకూలంగా ఉంటుంది.

- **లీజ్ - డెవలప్ - ఆపరేటర్ (LDO) మౌలిక సదుపాయాల మోడల్**-ప్రైవేటు భాగస్వామి ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సదుపాయాలను లీజ్ తీసుకొని, అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తూ, సదుపాయాన్ని నిర్దిష్ట కాలం పాటు నిర్వహిస్తాడు. అభివృద్ధి, నిర్వహణ, ఆదాయ ఉత్పత్తికి ప్రయివేటు సంస్థ బాధ్యత తీసుకుంటే ప్రభుత్వం యాజమాన్య పర్యవేక్షణను చేపడుతుంది. ఈ మోడల్ ముఖ్యంగా అధిక మూలధన అవసరమున్న ప్రాజెక్టులకు, ముఖ్యంగా హైదరాబాద్‌లోని ప్రపంచస్థాయి స్టేడియాల కోసం ఉపయోగిస్తారు.

ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రయివేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి PPP ఆధారంగా అభివృద్ధి చేసిన సదుపాయాలు ప్రభుత్వ మరియు అధికారిక కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తాయి. వ్యాపార లాభదాయకత కోసం, స్థల సామర్థ్యంలో 30% వరకు వాణిజ్య లేదా క్రీడేతర కార్యకలాపాలకు కేటాయించబడుతుంది. అన్ని సదుపాయాలు ప్రారంభ దశలోని క్రీడాకారుల నుండి విశిష్ట స్థాయిల క్రీడాకారుల వరకు విస్తృత వినియోగాలతో అందుబాటులో ఉండేలా చూసుకోవడం జరుగుతుంది.

### 3. అందుబాటులో ఉండే మరియు సమ్మిళిత మౌలిక సదుపాయాలు

అన్ని సదుపాయాలు సుస్థిరత, పర్యావరణ ప్రభావం, భద్రత, సామాన్యంగా అందుబాటులో ఉండే విధానాలుమరియు బహుళ క్రీడలు మరియు ప్రత్యేక క్రీడల శిక్షణ

అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయబడతాయి. అనుకూలమైన పని గంటలు, మెరుగైన భద్రత మరియు లైటింగ్ ఏర్పాట్లు వంటి చర్యలు, వివిధ వినియోగదారుల బృందాల కోసం సౌకర్యాన్ని పెంపొందిస్తాయి. అదనంగా, పారా-క్రీడాకారుల శిక్షణ కోసం ప్రత్యేక సమయాలు కూడా సదుపాయాల్లో కేటాయించబడతాయి.

### 4. రాష్ట్ర క్రీడా మౌలిక సదుపాయాల భాండాగారం

SATG సాంకేతిక భాగస్వాములు మరియు అగ్రిగేటర్ ప్లాట్‌ఫారమ్‌లతో కలిసి, క్రీడాకారులు, శిక్షకులు, సిబ్బంది కోసం రాష్ట్ర క్రీడా భాండాగారం మాదిరిగా ఒక రాష్ట్ర క్రీడల మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేసి నిర్వహించడమవుతుంది. రాష్ట్రంలో ఉన్న అన్ని క్రీడా సదుపాయాలను (స్టేడియాలు, మినీ స్టేడియాలు, శిక్షణ కేంద్రాలు, బహుళ ఉపయోగాల హాల్స్ మొదలైనవి) మ్యాప్ చేసి, భౌగోళిక సమాచార వ్యవస్థ (GIS) ఆధారంగా ఏర్పాటుచేసి నిర్వహిస్తుంది. ఈ ప్లాట్‌ఫారమ్‌లో సదుపాయాలను సజావుగా బుక్ చేసుకోవడానికి, అధిక బుకింగ్ నివారించడానికి మరియు న్యాయబద్ధ ప్రయోజనాలను కల్పించడానికి ప్రత్యక్ష బుకింగ్ వ్యవస్థ కలిగి ఉంటుంది. అదనంగా, సదుపాయాల స్థితిని పర్యవేక్షించడం, నిర్వహణ ట్రాకింగ్ మరియు అందుబాటును తనిఖీ చేసే సదుపాయాలను ఈ భాండాగారం మద్దతు ఇస్తుంది.



## అంశం 5 - నైపుణ్య అభివృద్ధి మరియు కెరీర్ మార్గాలు

- **సుస్థిర కెరీర్ మార్గాలు** : క్రీడాకారులు మరియు శిక్షణా పద్ధతుల కోసం నిర్మిత కెరీర్ మార్గాలను మరియు రిటైర్మెంట్ తర్వాత మద్దతును ఏర్పాటుచేయడం, దీర్ఘకాలిక ఉద్యోగాలు మరియు క్రీడలలో అవకాశాలు నిర్ధారించడం.
- **ప్రొఫెషనల్ విజ్ఞానం మరియు నైపుణ్య అభివృద్ధి** : ప్రస్తుత మరియు రిటైర్డ్ క్రీడాకారులకు విభిన్న కెరీర్ అవకాశాలకు అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించిన అప్‌స్కిల్లింగ్ మరియు రీస్కిల్లింగ్ కార్యక్రమాలు.

రాష్ట్రం క్రీడలలో మరియు క్రీడల ద్వారా నైపుణ్య అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుంటోంది. ప్రభుత్వము క్రీడా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ, అప్‌స్కిల్లింగ్ మరియు రీస్కిల్లింగ్ అవకాశాలు అందించడం ద్వారా నైపుణ్యంగల క్రీడా సిబ్బందిని పెంపొందించడానికి కట్టుబడి ఉంది. అదనంగా, రిటైర్డ్ క్రీడాకారులు సహా క్రీడలలో సుస్థిర కెరీర్ మార్గాలను లక్ష్యంగా పెట్టుకొని, లక్ష్యిత ఉద్యోగ కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు మరియు కెరీర్ మార్పుల మద్దతును సృష్టించడానికి ప్రయత్నిస్తుంది.

### 1.అథ్లెట్లు అప్‌స్కిల్లింగ్ మరియు రీస్కిల్లింగ్:

క్రీడాకారులు ఎక్కువ సమయాన్ని శిక్షణ మరియు పోటీల్లో వెచ్చిస్తారు. కాబట్టి, సాధారణ ఉద్యోగ రంగంలో ఉన్నవారు సాధించే నైపుణ్యాలకన్నా తక్కువ స్థాయిలో నైపుణ్యత కలిగి ఉంటారు. ఈ తేడాను దూరం చేయడం మరియు క్రీడాకారులు రెండవ లేదా ప్రత్యామ్నాయ కెరీర్‌ను కొనసాగించేందుకు రాష్ట్రం ఒక నిర్మిత అప్‌స్కిల్లింగ్ మరియు రీస్కిల్లింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటుచేస్తుంది. దీంట్లో అథ్లెట్ల నేపథ్యాన్ని బట్టి వర్గీకరించిన కార్యక్రమాలు ఉంటాయి, వీటిలో:

- **కెరీర్-రెడీ స్కిల్ డెవలప్‌మెంట్:**
  యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ (YISU) లో ప్రత్యేక స్కిల్లింగ్ ట్రాక్‌లు మరియు విద్యార్థుల ఉద్యోగ భర్తీ ప్రక్రియను పరిశ్రమలకు అనుగుణంగా కార్యాచరణ సాంకేతిక మరియు సాఫ్ట్ స్కిల్స్ (కమ్యూనికేషన్, నాయకత్వం, వ్యక్తిత్వ అభివృద్ధి) కోసం శిక్షణ కార్యక్రమాలు.

- **చదువుని కొనసాగించే మార్గాలు:** ఫీజు రాయితీలు మరియు సౌకర్యాలతో బ్రిడ్జ్ కోర్సులు, అకడమిక్ ఎంట్రీ పాయింట్లు. YISU, YIPESUలో వివిధ నేపథ్యాల వారికి డిగ్రీ ప్రోగ్రాములు, విశిష్ట క్రీడాకారులు మరియు ఫార్మల్ విద్య అందుకోని వారికి ప్రత్యేక ఎంపికలు.

- **రిటైర్మెంట్ తర్వాత స్పోర్ట్స్ ఎకోసిస్టంలో సంయోజనం:** పూర్వ క్రీడాకారులు శిక్షకులుగా, ఇన్‌స్ట్రక్టర్లు లేదా సాంకేతిక సిబ్బంది పాత్రలు చేపట్టేందుకు ప్రోత్సాహం. YIPESU వారు ప్రత్యేక ప్రాక్టికల్, రిఫ్రెషర్ కోర్సులు అందించి, క్రీడాల రంగంలో కొనసాగింపునకు సిద్ధం చేస్తుంది.

**2. జీవనోపాధి మరియు కెరీర్ మార్గాలు:**

SATG ఒలింపిక్స్, వరల్డ్ ఛాంపియన్‌షిప్స్, వరల్డ్ కప్స్, ఏషియన్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్ వంటి అంతర్జాతీయ పోటీలలో విజయాలు సాధించిన క్రీడాకారులకు వేరువేరు సందర్భాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే మార్గదర్శకాలను సృష్టించి, నవీకరిస్తుంది. పద్మభూషణ్, పద్మ విభూషణ్, ద్రోణాచార్య అవార్డు, ఖేల్ రత్న, అర్జున అవార్డులు పొందిన వారికి కూడా ఈ విధానం వర్తిస్తుంది.

ప్రభుత్వం క్రీడాకారుల ప్రాధాన్యంతో కూడిన నియామక పథకాన్ని ప్రవేశపెట్టనుంది. అలాగే, ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం క్రీడాకారుల కోసం ప్రత్యేక పథకాన్ని కూడా ప్రవేశపెట్టనుంది. క్రీడాకారులు, కోచ్‌లు, మద్దతు సిబ్బంది, సాంకేతిక అధికారులు మరియు సెలెక్టర్ల కోసం ప్రత్యేక కాజువల్ సెలవులు / ఆన్-డ్యూటీ విధానాలను పెంపొందించనున్నారు.

**3. పదవీవిరమణ పొందిన క్రీడాకారులు మరియు శిక్షకులకు పెన్షన్:**

ప్రతిభావంతులైన వెటరన్ అథ్లెట్లు మరియు కోచ్‌లకు పెన్షన్ మద్దతు అందించబడుతుంది. ఇలాంటి పెద్దలను వివిధ క్రీడా సంబంధిత బాధ్యతలవైపు మారడానికి ప్రోత్సహించి, వారికి మద్దతు అందించి, వారు తమ జ్ఞానం, అనుభవాలు మరియు అవగాహనను యువ క్రీడాకారులతో పంచుకునేలా ప్రోత్సహించి, బలమైన శిక్షణా వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకోబడతాయి.

## వనరులు, పర్యవేక్షణ ప్రణాళిక

తెలంగాణ క్రీడా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం, నిర్వహణ, మదింపు చేయడానికి వనరులు, పర్యవేక్షణ, ప్రణాళిక కొరకు ఒక స్థిరమైన రూపకల్పన ఏర్పాటు చేయడం / విభిన్న మార్గాల ద్వారా నిధులను సమకూర్చే యంత్రాంగాలు, ప్రైవేటు రంగ భాగస్వామ్యాల ద్వారా ప్రత్యేక దృష్టితో వనరులు జవాబుదారీతనంపై పారదర్శకంగా కేటాయించేలా చూడడానికి క్షేత్రస్థాయిలో, అత్యుత్తమ క్రీడలు రెండింటిలో రాష్ట్రం సహాయాన్ని అందిస్తుంది. ప్రత్యేకించిన క్రీడాకారులకు మద్దతు, సమాజ భాగస్వామ్యం తోడ్పాటుదారుల గుర్తింపు నిబంధనలు ఈ ప్రణాళికలో చేర్చి రాష్ట్రమంతటా సమ్మిళిత, పటిష్టమైన క్రీడా వాతావరణ వ్యవస్థను పెంపొందిస్తుంది. పారదర్శకతను పెంచడానికి విధానాలను సరళీకృతం చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచడానికి ప్రాధాన్యత నివ్వడమయింది.

విధాన అమలు ప్రక్రియను స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ పర్యవేక్షించి నిధుల కేటాయింపు వినియోగాన్ని పరిశీలిస్తుంది. ఇది ఒక సముచితమైన మానిటరీ, మదింపు (M&E) కమిటీ ద్వారా లేదా స్వయంగా ఒకటవ సంవత్సరం, మూడవ సంవత్సరం, ఐదవ సంవత్సరం సమీక్షలను నిర్వహించి ఈ సమీక్షల ఫలితాల ఆధారంగా విధాన సవరణలు చేయడమవుతుంది. క్రీడా నిపుణులు పరిపాలకులు, క్రీడాకారులు, విధానరూపకర్తలతో చర్చలు కొనసాగేలా చూడడానికి క్రమబద్ధమైన సమావేశాలు, సమ్మిట్లు, భాగస్వామ్య సంప్రదింపులను నిర్వహించడానికి కూడా ఉద్దేశ్యింపబడింది. ప్రస్తుత అవసరాలు ప్రపంచవ్యాప్తంగా అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా ఈ విధానం ఉండేలా చూడడానికి విధాన పురోగతిని సమీక్షించి, ఉత్పన్నమవుతున్న సవాళ్లపై అవగాహనను పెంపొందించుకుని నియతికాలికంగా నవీనీకరణల కోసం ఈ కార్యక్రమాలు అనుమతించబడుతాయి.

### 1. క్రీడల అభివృద్ధి కోసం నిధుల సమీకరణ :

#### 1.1 తెలంగాణ క్రీడల అభివృద్ధి నిధి (TSDF)

రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు, విదేశాలలో ఉంటున్న భారతీయుల (OCI) నుండి నిధులు, MP/MLA స్థానిక ప్రాంతాభివృద్ధి (LAD) పథకాలు, ఖేలో ఇండియా, ఇతర సంబంధిత పథకాల వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులలో క్రీడల మౌలిక సదుపాయాలపై రెంటల్ ఫీజు, పరిశ్రమల సామాజిక బాధ్యతల (CSR) నిధులతో పాటుగా వివిధ వనరుల నుండి ఈ నిధి విరాళాలను స్వీకరిస్తుంది. ఈ విభిన్న నిధుల కూర్పు విధానం స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ లక్ష్యాలను స్థిరీకరించి అభివృద్ధి చెందేలా చేస్తుంది. 'తెలంగాణ స్పోర్ట్స్ హబ్' నిధులను పర్యవేక్షిస్తుంది.

#### 1.2 జిల్లాస్థాయిలో క్రీడా నిధి

జిల్లా కలెక్టర్‌ల వద్ద అందుబాటులో ఉన్న కీలకమైన మిగులు నిధి (CBF)లో 10 శాతాన్ని ప్రతీ సంవత్సరం జిల్లా క్రీడల అభివృద్ధికి కేటాయించడమవుతుంది.

పారదర్శకత, జవాబుదారి తనం ఉండేలా చూడడానికి టిఎస్‌డిఎఫ్ నిధుల రాకడలను బట్వాడాలను ట్రాక్ చేయడానికి ఒక డిజిటల్ ప్లాట్‌ఫారం అభివృద్ధి చేయడమవుతుంది. నిధుల వినియోగంపై పటిష్టమైన పర్యవేక్షణను సమకూర్చడానికి మౌలిక సదుపాయాలు, స్కాలర్‌షిప్, క్షేత్ర స్థాయి కార్యక్రమాలతోపాటుగా నిర్దిష్ట కార్యక్రమాలకు ప్రతి సహకారంను వివరంగా మ్యాప్ చేయడమవుతుంది.

### 2. పోటీతత్వ, ఉన్నత శ్రేణి క్రీడలకు సహకారం.

#### 2.1 విశిష్ట అథ్లెట్‌లు, కోచ్‌లకు మద్దతు :

పారా క్రీడాకారులు, ప్రత్యేక క్రీడాకారులు వారి శిక్షకులతో సహా విశిష్ట అథ్లెట్‌లకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికపరమైన, ఆర్థికేతర మద్దతును అందిస్తుంది. ఈ మద్దతులో క్రీడా సామాగ్రి, దుస్తులు, పరికరాలు మరియు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనేందుకు శిక్షణ

కోసం నిధులు సమకూర్చడం జరుగుతుంది. ఆర్థిక సహకారం కేటాయింపుల నిర్వహణ కొరకు ప్రభుత్వం ఈ క్రింది పేర్కొన్న కమిటీలను ఏర్పాటు చేస్తుంది.

- **పరిశీలన కమిటీ (5 గురు సభ్యులు)** : SATG మేనేజింగ్ డైరెక్టరు అధ్యక్షతన గల ఈ కమిటీలో సాంకేతిక విభాగం, అసోసియేషన్‌లు, పరిపాలన మరియు టిఓఎల నుంచి ప్రతినిధులు ఉంటారు. ఈ కమిటీ ప్రాథమిక పరిశీలన జరిపి, దరఖాస్తులను మదింపు చేస్తుంది.

- **ఆమోదిత కమిటీ (12 మంది సభ్యులు):** 12 మంది సభ్యులు గల ఈ కమిటీకి గౌరవనీయులైన క్రీడల శాఖామంత్రిగారు అధ్యక్షత వహిస్తారు. ఈ కమిటీలలో SATG ఛైర్మన్, క్రీడాశాఖ కార్యదర్శి, SATG మేనేజింగ్ డైరెక్టరు, ఆర్థిక శాఖ ప్రతినిధి మరియు నలుగురు అసోసియేషన్ ప్రతినిధులు (రొటేషన్ పద్ధతి)న, TOA అధ్యక్షుడు కాని కార్యదర్శి మరియు ఇద్దరు క్రీడా ప్రముఖులు ఉంటారు. నగదు ప్రోత్సాహకాలు, ఔట్ ఆఫ్ పోకెట్ అలవెన్స్ (OPA) మరియు ఉపకార వేతనాలు ఆమోదించడం వీరి బాధ్యత.

రాష్ట్రంలో గుర్తింపు పొందిన క్రీడాకారులకు, జట్లకు ఆర్థిక సహాయం కోసం మరియు మార్గదర్శకాలను రూపొందించడానికి అధికారం ఇవ్వడానికి ఈ కమిటీ తప్పనిసరి. జాతీయ, అంతర్జాతీయ పోటీల ఫలితాల ఆధారంగా క్రీడాకారుల పనితీరు ఆధారిత శ్రేణులుగా వర్గీకరించడమవుతుంది. ప్రతి స్థాయికి తగిన ప్రోత్సాహకాలను అనుమతిస్తుంది. ఆర్థిక సహాయంలో రెండు భాగాలు ఉంటాయి. ఆహారం, కిట్ (దుస్తులు, పరికరాలతో సహా) కోసం అలవెన్సు, శిక్షణ (ఎంపిక చేసిన సందర్భాలలో అంతర్జాతీయ శిక్షణతో సహా) జాతీయ, అంతర్జాతీయ ఈవెంట్లలో పాల్గొనడం, ప్రయాణ మరియు వసతి సౌకర్యాలు, వ్యక్తుల పనితీరు ఆధారంగా అదనపు అంశాలు ఉంటాయి. అగ్రశ్రేణి క్రీడాకారులకు అందించాల్సిన ఏదైన ఉపాధిని కూడా ఆమోద కమిటీ (అంశాల) వారిగా నిర్ణయిస్తుంది.

గుర్తింపు పొందిన క్రీడా కారులతోపాటు వృద్ధిలోకి వస్తున్న క్రీడాకారుల ప్రతిభను కూడా క్రమపద్ధతిలో గుర్తించి మద్దతు ఇచ్చేలాగా ప్రభుత్వం చూస్తుంది. ఎస్ఎటిజి సంబంధిత క్రీడా సంస్థల సమన్వయంతో, నిర్ధారించిన టాలెంట్ పూల్‌లో ప్రతి క్రీడలో సామర్థ్యం

కలిగిన సుమారు 30 శాతం క్రీడాకారుల జాబితాను రూపొందిస్తుంది. ఈ గుర్తించబడిన క్రీడాకారులు వారి క్రీడా సామర్థ్యాన్ని పెంపొందించడానికి దామాషా ప్రకారం ఆర్థిక మరియు పరిపాలన సహాయాన్ని పొందుతారు. సిఎం కప్ (రాష్ట్రస్థాయి), ఖేలో ఇండియా యూత్ గేమ్స్ మరియు ఖేలో ఇండియా స్కూల్ గేమ్స్ విజేతలకు వారు పతకం సాధించినప్పటి నుండి కనీసం ఒక సంవత్సరంపాటు రివార్డులను అందచేయడమవుతుంది. ప్రోత్సాహకాల కొనసాగింపు వారి పనితీరుపై ఆధారపడి మరియు వార్షిక సమీక్షకు లోబడి ఉంటుంది, నమ్మకమైన స్థిరమైన నిర్వాహకులకు నిరంతర మద్దతును అందజేయబడుతుంది.

అదనంగా, క్రీడాకారుల క్రీడా పరమైన, విద్యా పరమైన వృద్ధికి మద్దతు ఇచ్చేందుకు YIPESU సమన్వయంతో చదువుకునే క్రీడాకారులకు ఔట్ ఆఫ్ పోకెట్ అలవెన్స్ మరియు స్కాలర్‌షిప్‌లు అందించడం జరుగుతుంది.

అర్హత, అనుభవం, సాధించిన ఫలితాలు మరియు గత అవార్డులు మొదలైన వాటి ఆధారంగా కోచ్‌ల కోసం ఎలైట్, ఎమర్జింగ్ మరియు ఫౌండేషన్ కేటగిరీలతో మూడు అంచెల వ్యవస్థను ఏర్పాటు చేయడమవుతుంది. ఈ ప్రకారంగా మూడు విభాగాల కోచ్‌లకు రివార్డులు, ఆర్థిక ప్రోత్సాహకాలను అందించడమవుతుంది.

## 2.2 గుర్తింపు పొందిన రాష్ట్ర క్రీడా సంఘాలకు సహాయం

క్రీడా సంఘాలు సమర్థవంతంగా పని చేసేందుకు మరియు అన్ని స్థాయిలలో క్రీడల అభివృద్ధిని ప్రోత్సహించేందుకు గుర్తింపు పొందిన రాష్ట్ర క్రీడా సంఘాలకు క్రీడల హబ్ ఆర్థిక సహాయం అందిస్తుంది. వివిధ పోటీలు నిర్వహించే సంస్థలకు, అట్టడుగు స్థాయిలో తాలుకాలు, మండలాలు, జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో నిర్వహించే కార్యక్రమాలకు మరియు ప్రతిభాభివృద్ధి చర్యలకు నిధులు అందుతాయి. ఆయా జాతీయ సమాఖ్యలు గుర్తించిన సంఘాలు మరియు 2011, జాతీయ క్రీడల అభివృద్ధి నియమావళికి అర్హత కలిగిన సంఘాలకు మాత్రమే సహాయం లభిస్తుంది. ఈ వికేంద్రీకృత నిధుల పంపిణీ పద్ధతి స్థానిక క్రీడల సామర్థ్యాన్ని పెంచి, ప్రాంతీయ పోటీలు మరియు కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది.

### 3. క్రీడాకారులకు, శిక్షకులకు ప్రోత్సాహకాలు మరియు సన్మానాలు

తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులు మరియు శిక్షకులకు వ్యవస్థీకృత ప్రోత్సాహకాలు మరియు గుర్తింపునిచ్చేందుకు సమగ్ర కార్యాచరణను అమలు చేస్తుంది. క్రీడాకారుల విశిష్ట ప్రతిభను ప్రోత్సహించి, భద్రతను కల్పించి మరియు క్రీడాకారుని వృత్తి జీవితాన్ని, సేవలను అన్ని దశలలో వేడుకగా జరుపుకోవడానికి ఈ వైఖరిని రూపొందించడమైనది.

### 3.1 క్రీడాకారులకు గ్రేడెడ్ ప్రోత్సాహకాలు :

జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో సాధించిన విజయాల ఆధారంగా క్రీడాకారులు, శిక్షకులను విభజించేందుకు గ్రేడెడ్ ప్రోత్సాహక విధానాన్ని ఏర్పాటు చేసి అగ్రశ్రేణి ప్రతిభావంతులకు అత్యధిక మద్దతు అందించడమే కాకుండా ఔత్సాహిక సెమీ ప్రొఫెషనల్ క్రీడాకారులు ముందుకు వెళ్లేందుకు ప్రోత్సాహాన్ని అందించడమవుతుంది.

ముఖ్యమైన పోటీలలో విజయం సాధించిన క్రీడాకారులకు, ప్రతి పథకం విభాగంలో, రాష్ట్రం ముందుగా ప్రకటించిన నిర్దిష్టమైన సొమ్ముతో నగదు ప్రోత్సాహకాలను అందించడమవుతుంది.

| పోటీలు | బంగారు | వెండి | కంచు | పాల్గొనడం |
|---|---|---|---|---|
| ఒలంపిక్స్ / పారా ఒలంపిక్స్ క్రీడలు | 6 కోట్లు | 4కోట్లు | 2.5కోట్లు | 15 లక్షలు |
| యూత్ ఒలంపిక్స్ | 1 కోటి | 65లక్షలు | 40లక్షలు | 2.5లక్షలు |
| కామన్ వెల్త్ / పారా కామల్‌వెల్త్ క్రీడలు | 1.5కోట్లు | 75లక్షలు | 50లక్షలు | 7.5లక్షలు |
| యూత్ కామల్‌వెల్త్ క్రీడలు | 25లక్షలు | 12.5లక్షలు | 8లక్షలు | - |
| ఏషియన్ / పారా ఏషియన్ క్రీడలు | 3కోట్లు | 1.5కోట్లు | 75లక్షలు | 7.5లక్షలు |
| యూత్ ఏషియన్ క్రీడలు | 50లక్షలు | 25లక్షలు | 15లక్షలు | - |
| ప్రత్యేక ఒలంపిక్స్ | 50లక్షలు | 30లక్షలు | 20లక్షలు | 5లక్షలు |
| డెప్లింపిక్స్ | 1.2కోట్లు | 80లక్షలు | 40లక్షలు | 2.5లక్షలు |
| ప్రపంచకప్ /ఛాంపియన్ షిప్, పారా ప్రపంచ క్రీడలు/ పారా ప్రపంచ కప్ /పారా ప్రపంచ ఛాంపియన్ షిప్ (4 సంవత్సరాలకు ఒకసారి) | 1.5కోట్లు | 75లక్షలు | 50లక్షలు | 10లక్షలు |

| | | | | |
|---|---|---|---|---|
| ప్రపంచ కప్ /ఛాంపియన్ షిప్, పారా ప్రపంచ కప్ / పారా ప్రపంచ ఛాంపియన్ షిప్ (2 సంవత్సరాలకు ఒకసారి) | 75లక్షలు | 50లక్షలు | 30లక్షలు | - |
| ప్రపంచ కప్ /ప్రపంచ ఛాంపియన్ షిప్ / పారా ప్రపంచ క్రీడలు / పారా ప్రపంచ ఛాంపియన్ షిప్ / కప్ (వార్షిక) | 50లక్షలు | 30లక్షలు | 20లక్షలు | - |
| ఎస్ఎఎఫ్ క్రీడలు | 7లక్షలు | 5లక్షలు | 3లక్షలు | - |
| ఎస్ఎఎఫ్ జూనియర్ గేమ్స్ | 7లక్షలు | 5లక్షలు | 3లక్షలు | - |
| జాతీయ / పారా జాతీయ క్రీడలు | 5లక్షలు | 3లక్షలు | 2లక్షలు | - |
| ఖేలో ఇండియా | 2లక్షలు | 1.50లక్షలు | 1లక్ష | - |
| ఐబిఎస్ఎ ప్రపంచ క్రీడలు | 60లక్షలు | 40లక్షలు | 20లక్షలు | - |
| ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు / ఛాంపియన్ షిప్ | 7లక్షలు | 5లక్షలు | 3లక్షలు | - |
| ఏషియన్ / కామన్వెల్త్ ఛాంపియన్ షిప్ /కప్ | 25లక్షలు | 15లక్షలు | 10లక్షలు | - |
| 4- సంవత్సరాల అంధుల క్రికెట్ ప్రపంచ కప్ | 25లక్షలు | 15లక్షలు | 10లక్షలు | - |

అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతనలకు అనుగుణంగా ఆమోద కమిటీ క్రమానుగతంగా జారీ చేసే మార్గదర్శకాల ప్రకారం ఓపెన్, జూనియర్ మరియు సబ్ జూనియర్ వర్గాలకు అదనపు ఈవెంట్లు.

చట్టబద్ధమైన ఆమోదిత కమిటీ నిర్ధారించిన అర్హత కలిగిన క్రీడాకారులకు నగదు పురస్కారాలు, క్రీడా అకాడమీలకు స్థలం కేటాయింపు మరియు ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరుగుతుంది.

### 3.2 క్రీడలకు చేసే సేవలకు గాను రాష్ట్ర క్రీడల అవార్డులు :

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి గణనీయమైన సేవలు అందించిన క్రీడాకారులు, శిక్షకులు, పాత్రికేయులు, పాఠశాలలో మరియు కార్పొరేట్ భాగస్వాములను గుర్తిస్తూ వార్షిక అవార్డుల పురస్కార కార్యక్రమం ద్వారా క్రీడా రంగ విశిష్టతను రాష్ట్రం వేడుకగా జరుపుకుంటుంది. అవార్డులు అందచేయవలసిన తాత్కాలిక జాబితా ఈ క్రింది విధంగా ఉంది.

- క్రీడలలో విశిష్ట ప్రతిభ - పురుషులు
- క్రీడలలో విశిష్ట ప్రతిభ - మహిళలు
- పారా స్పోర్ట్స్ / ప్రత్యేక ఆటపోటీలలో విశిష్ట ప్రతిభ

- కోచింగ్‌లో విశిష్ట సేవలు
- క్రీడల జర్నలిజంలో శ్రేష్టత
- క్రీడల పాఠశాల / విభాగం ప్రోత్సాహం
- క్రీడల ప్రోత్సాహం / కార్పోరేట్
- క్రీడలలో జీవితకాల విజయం / క్రీడల ప్రోత్సాహం

పరిశీలక కమిటీ అవార్డు అర్హత స్పష్టమైన మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను సమీక్షించక నగదు బహుమతులను మరియు రాష్ట్ర గుర్తింపులతో సహా అన్ని అవార్డులను ప్రతిపాదిత రాష్ట్ర క్రీడల దినోత్సవంనాడు ప్రధానం చేయడం జరుగుతుంది.

## 4. సామర్థ్య పర్యవేక్షణ మరియు వనరుల సమీకరణ విధానం :

సుస్థిరమైన, బాధ్యతాయుతమైన క్రీడల అభివృద్ధి కార్యాచరణకు మద్దతు ఇచ్చేందుకు విధానం యొక్క కీలకమైన భాగంగా ఒక సామర్థ్య పర్యవేక్షణ మరియు వనరు సమీకరణ విధానం ఏర్పాటు అవుతుంది. ఈ వ్యవస్థ సామర్థ్య అంచనా, వ్యూహాత్మక వనరుల కేటాయింపు, శ్రామిక శక్తి-ప్రణాళిక, మౌలిక సదుపాయాల ట్రాకింగ్, ఆర్థిక జవాబుదారితనం, కార్యక్రమ మూల్యాంకనం వంటి కీలక లక్ష్యాలతో వనరులను మూల్యాంకనం చేస్తుంది మరియు మెరుగుపరచబడుతుంది.





Indoor Stadium, Saroornagar



Gachibowli Indoor Stadium



KVBR Indoor Stadium, Yousufguda





Hockey Complex, Gachibowli



GMCB Athletics Stadium





Skeet & Trap Ranges